# సంపాదకీయం

## మోదీ మాస్టర్ స్ట్రోక్!

భారత రాజకీయ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేసే కీలకమైన 'జమిలి ఎన్నికల' విధానంపై మరోమారు చర్చ మొదలైంది. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే తమ సర్కారు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల శాసన సభ ఎన్నికలను కలిపి నిర్వహించడానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. భారత ఎన్నికల వ్యవస్థలో పెద్ద మార్పు తీసుకురావాలనే ప్రయత్నం కొన్ని నెలలుగా కొనసాగుతోంది. లోక్‌సభ, విధానసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే 'వన్ నేషన్?వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చర్చలు తీవ్రమవుతున్నాయి. కమిటీ ఛైర్మన్ పీపీ చౌదరి ఇటీవలి అప్‌డేట్‌లో స్టేక్‌హోల్డర్లలో అధిక శాతం మద్దతు ఉందని, 2034కు బదులు 2029లోనే అమలు చేయవచ్చని సూచించారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అయింది.జేపీసీ చైర్మన్ పీపీ చౌదరి ప్రకారం, ఇప్పటివరకు సంప్రదించిన సివిల్ సొసైటీ, నిపుణులు, వివిధ సంస్థల్లో సుమారు 99 శాతం మంది జమిలి ఎన్నికలకు అనుకూలంగా మాట్లాడారు. కమిటీ పలు రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. రాజ్యాంగ సవరణ 2028లోగా పూర్తయితే, 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటు కొన్ని విధానసభలను కలిపి నిర్వహించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి కీలకం. కొన్ని రాష్ట్రాలు తమ అసెంబ్లీలను ముందస్తుగా రద్దు చేసి చక్రం సరిపోల్చుకుంటే మరింత సులభమవుతుంది. దేశంలోని 17 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా అధికారంలో ఉన్నది. మరో ఐదు రాష్ట్రాల్లో బీజేపీ మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి. అలా మొత్తంగా 22 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలు జరుగడానికి ముందే ఎన్డీయే పాలిత 11 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే మరో నాలుగు ఎన్డీయే రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిగతా ఏడు ఎన్డీయేపాలిత రాష్ట్రాల ఎన్నికలు 2030-31 మధ్య జరుగనున్నాయి. దీంతో జమిలి ఎన్నికల కోసం తమ రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పాలనను వెనక్కి కానీ ముందుకు కానీ జరుపుకునేందుకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని ఎన్డీయే సర్కారు భావిస్తున్నది.2029లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం, హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో 'జమిలి' ప్రక్రియకు పెద్దగా ఇబ్బందులు ఎదురు కావడం లేదు. అయితే 2028లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, త్రిపుర, తెలంగాణ, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం అసెంబ్లీల గడువు ముగుస్తున్నది. జమిలి ఎన్నికల కోసం ఆయా అసెంబ్లీల కాలాన్ని 5 నెలల నుంచి ఏడాది వరకు పొడిగించాల్సి ఉంటుంది.ఇక బీహార్, ఢిల్లీ, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీల గడువు 2030-31లో ముగియనున్నది. వాటి గడువును ఒకటి నుంచి రెండేండ్లు తగ్గించాల్సి వస్తుంది. అయితే, ఇంతటి భారీ సంస్కరణకు పార్లమెంట్ శాసనపరమైన మార్పులు చేయడంతో పాటు విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం అవసరమవుతుంది. ఈ ప్రతిపాదనను జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న విపక్ష ప్రభుత్వాలు పెద్దయెత్తున వ్యతిరేకించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలోనే తొలుత తాము అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో జమిలి ప్రక్రియను కొనసాగించడానికి ఎన్డీయే ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయిగతంలో 2034ని లక్ష్యంగా చెప్పినా, ఇప్పుడు ముందుకు తీసుకురావాలనే ఆలోచన బలపడుతోంది. ఇది రెండు దశల్లో అమలు కావచ్చు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు పి. చిదంబరం, ప్రియాంకా గాంధీ వాద్రా, సాగరికా ఘోష్, సుప్రియా సూలే తదితరులు పాల్గొన్నారు. చిదంబరం బలంగా వ్యతిరేకించారు. ప్రస్తుత రూపంలోని ప్రతిపాదన రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని దెబ్బతీస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వాదించారు. ఎన్నికైన అసెంబ్లీల పదవీకాలాన్ని తగ్గించడం సమస్యాత్మకమని అభిప్రాయపడ్డారు. మరోవైపు పద్మ అవార్డు గ్రహీతలు, కొన్ని పాలసీ గ్రూపులు జాతీయ ప్రయోజనంగా చూశారు. అయితే తగిన రక్షణలు, స్పష్టమైన నిబంధనలు అవసరమని సూచించారు. ఎన్నికల కమిషన్‌కు అధిక అధికారాలు రాకుండా జాగ్రత్తలు కావాలని కూడా అభిప్రాయాలు వచ్చాయి.మద్దతుదారులు పదేపదే ఎన్నికల వల్ల జరిగే ఆర్థిక నష్టం, అభివృద్ధి పనుల్లో అంతరాయం, మోడల్ కోడ్ వల్ల పాలనా స్తబ్దతను ఎత్తి చూపుతున్నారు. జమిలి ఎన్నికలు ఖర్చు తగ్గించి, పాలనకు స్థిరత్వం ఇస్తాయని వాదిస్తున్నారు. ఇక వ్యతిరేకులు ఫెడరల్ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం, ప్రాంతీయ సమస్యలు జాతీయ అంశాల్లో కలిసిపోయే అవకాశం, చిన్న పార్టీలపై ప్రభావం లాంటి వాటిని లెక్కపెడుతున్నారు.జేపీసీ నివేదిక శీతాకాల సమావేశం వరకు వాయిదా పడింది. రాజకీయ సమ్మతి ఏర్పడితే 2029లో పాక్షికంగా అయినా అమలు సాధ్యమే. లేకపోతే 2034 వైపు వెళ్తుంది. ఈ ప్రతిపాదన భారత ప్రజాస్వామ్య పనితీరును పునర్నిర్మించే ప్రయత్నం. సమ్మతి, రాజ్యాంగ రక్షణలు, రాష్ట్రాల సహకారం లేకుండా ముందుకు సాగడం కష్టం. భవిష్యత్ దిశను నిర్ణయించేది పార్లమెంట్ చర్చలు, రాజకీయ సంకల్పమే.కుల గణన విధానంపై విశ్లేషకులు, కార్యకర్తలు, రాజకీయ నేతలతో 'స్క్రోల్' సంస్థ మాట్లాడినప్పుడు పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వారిలో అధికశాతం మంది కులాలను లెక్కించేందుకు ఎన్నుకున్న పద్ధతి లోపభూయిష్టమని అన్నారు. ఇటీవల బీహార్, తెలంగాణ తదితర రాష్ట్రాలు కులగణన నిర్వహించినప్పుడు 2011 మోడల్‌కు కట్టుబడి ఉండాలనే మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని వారు ప్రశ్నించారు. జనాభా లెక్కల్లో సేకరించే కుల డేటా నిరుపయోగంగా మారుతుందని కొందరు విమర్శకులు వాదించారు. 2021 సెప్టెంబర్ 21న మోదీ ప్రభుత్వం కుల గణన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అఫిడవిట్‌లోని 12(డి) పేరాలో '2011 జనాభా లెక్కల నిర్వహణకు ముందు కులాల రిజిస్ట్రీ ఏదీ సిద్ధం చేయలేదు' అని ఉంది. కాగా కులగణన కోసం ఎన్యూమరేటర్లు మొదట ప్రజలను షెడ్యూల్ కులాలు(ఎస్‌సీ) లేదా షెడ్యూల్ తెగలకు(ఎస్‌టీ) చెందినవారా కాదా అని అడుగుతారు. ఈ సమయంలో ప్రజలు తమ కులాన్ని ప్రకటించడానికి ఇష్టపడటం లేదని చెప్పే అవకాశం కూడా ఉందని 'ది హిందూ' పేర్కొంది. కాగా కులంపై పరిమితులు లేని ప్రశ్నలు ఉండటం వలన వైవిధ్యంతో కూడిన సమాధానాలు వస్తాయని ఇది అర్థవంతమైన విశ్లేషణను అందించదని విమర్శకులు వాదిస్తున్నారు. 2001 నుంచి జనాభా లెక్కల్లో కులం లెక్కింపుపై వాదన చేస్తున్న సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్ పాండే దీనిని ప్రణాళికాబద్ధమైన వైఫల్యం అని పేర్కొన్నారు. కులం గురించి పలు ప్రశ్నలు అడగడం వల్ల ఒకే సమాజానికి చెందిన వారు వేర్వేరు కులాల పేర్లతో తమను తాము గుర్తించుకునే అవకాశం ఉంది

---

# ప్రేమలో 19 ఏళ్లు

### - వివాహ వార్షికోత్సవం సందర్భంగా లోకేశ్‌బ్రహ్మణి ప్రేమ సందేశాలు
### - సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దంపతుల భావోద్వేగ పోస్టులు

అమరావతి: (విజన్ ఆంధ్ర)

ఏపీ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, ఆయన సతీమణి నారా బ్రహ్మణి బుధవారం 19వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు ప్రేమను చాటుకుంటూ భావోద్వేగ సందేశాలను పంచుకున్నారు. వారి పోస్టులు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.బ్రహ్మణి పోస్టును షేర్ చేసిన లోకేశ్.. 19 ఏళ్ల వైవాహిక ప్రయాణంలో ప్రతి కష్టసుఖంలోనూ ఆమె తనకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఓర్పు, బలం, బేషరతైన ప్రేమను అందించారని కొనియాడారు. "19 సంవత్సరాలు.. 6,940 రోజులు.. ప్రతి గెలుపోటములో నువ్వు నాకు తోడుగా నిలిచావు. హ్యాపీ యానివర్సరీ.. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలి" అంటూ శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు బ్రహ్మణి కూడా తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భావోద్వేగ పోస్టు చేశారు. కలిసి నిర్మించుకున్న జీవితానికి, పంచుకున్న జ్ఞాపకాలకు కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలోని ప్రతి ఎత్తుపల్లంలో లోకేశ్ తనకు అండగా నిలిచారని పేర్కొంటూ, భవిష్యత్తులో రాబోయే మరిన్ని సాహసాలను కలిసి ఎదుర్కొనేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.2007లో వివాహం నారా లోకేశ్, బ్రహ్మణిల వివాహం 2007 ఆగస్టు 26న జరిగింది. వీరికి దేవాన్ష్ అనే కుమారుడు ఉన్నారు. రాజకీయ కార్యకలాపాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ కుటుంబానికి లోకేశ్ ప్రాధాన్యత ఇస్తుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ దంపతులకు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

---

# రాష్ట్ర ప్రగతిని, బీసీల అభ్యున్నతిని అడ్డుకునేందుకు తాడేపల్లి పెత్తందారు కుట్రలు :మంత్రి కొల్లు రవీంద్ర

- జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై అభూత కల్పనలు చేస్తున్నారు
- అసెంబ్లీలో ఎల్ నినో, వర్షాభావ పరిస్థితులపై చర్చ పెడితే వైసీపీ ఎమ్మెల్యేలు ఎందుకు రాలేదు?
- 2023లో 54 మండలాల్లో కరువు వస్తే నాటి జగన్ ప్రభుత్వం రైతులకు ఏం సహాయం చేసింది?
- గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పట్టించుకోకుండా రాష్ట్రానికి జగన్ తీవ్ర ద్రోహం చేశారు
- లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరిని ఈడీ అధికారులు ఆధారాలతో అరెస్ట్ చేస్తే, దాన్ని బీసీలపై దాడిగా చిత్రీకరించడం హాస్యాస్పదం
- ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**ఎన్టీఆర్ భవన్, మంగళగిరి (విజన్ ఆంధ్ర)**



రాష్ట్రంలో నెలకొన్న వర్షభావ పరిస్థితులపై జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విపత్తులు, సంక్షోభాలు వచ్చినప్పుడు ప్రజలను ఎలా ఆదుకోవాలి, భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండాలనే దూరదృష్టితో సమర్థవంతంగా పనిచేసే ఏకైక నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మాత్రమేనని స్పష్టం చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినో అనేది కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైన సమస్య కాదు, ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని దెబ్బతీసింది. వర్షపాతం తగ్గినప్పటికీ కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. తొలి ప్రాధాన్యతగా తాగునీటి అవసరాలు తీర్చడం, ఆపై ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. వర్షభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంపై ప్రభుత్వం అసెంబ్లీలో బహిరంగ చర్చ పెడితే వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ ముఖం చాటేశారు. ప్రజా సమస్యలపై నిబద్ధత ఉంటే అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదు? ఇంట్లో కూర్చుని కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రెస్‌మీట్లు పెట్టి కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. 2023లో 54 మండలాల్లో కరువు వచ్చినా జగన్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అతివృష్టి, అనావృష్టి, తుఫానుల వల్ల రైతాంగానికి దాదాపు 20,000 కోట్ల నష్టం వాటిల్లితే, విదిల్చింది కేవలం 1,600 కోట్లు మాత్రమే. అసెంబ్లీకి వస్తే ఐదేళ్ల పాపాలు, వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే జగన్ సభకు రాలేదు. గత ఐదేళ్లలో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు వైసీపీ ఖర్చు చేసింది కేవలం 2,000 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టుల కోసం దాదాపు 13,500 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేస్తోంది. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్పష్టమైన గడువులు నిర్ణయించి, ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, రైతాంగాన్ని అప్పులపాలు చేసిన జగన్‌మోహన్ రెడ్డికి ఇరిగేషన్, వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితోనే నేడు రాష్ట్రంలో కరవు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని స్పష్టం చేశారు. ఆనాడు పట్టిసీమ ప్రాజెక్టును అవహేళన చేసి, పంపులను ఉల్లిపాయల కాటాకు వేయాలంటూ జగన్ మాట్లాడిన మాటలు అసెంబ్లీ రికార్డుల్లో ఉన్నాయి. నేడు అదే పట్టిసీమ ఉండబట్టే ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకుని కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందించగలుగుతున్నాం. హంద్రీ-నీవా ప్రాజెక్టుపై 3,800 కోట్లు ఖర్చు చేసి కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు వరప్రసాదంగా మార్చాం. చిత్తశుద్ధితో పనిచేసి కుప్పం, పులివెందుల వరకు నీళ్లు తీసుకెళ్లిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. రిజర్వాయర్లలో నీటి నిల్వలను పెంచడంతో పాటు తుంగభద్రకు 33 గేట్లను విజయవంతంగా బిగించాం. గత ప్రభుత్వం రద్దు చేసిన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని రాయలసీమ రైతులకు తిరిగి పునరుద్ధరించాం. 8,000 కోట్ల వెలుగొండ ప్రాజెక్టుకు వైసీపీ ఐదేళ్లలో కేవలం 800 కోట్లే విదిల్చింది. కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం చెల్లించి, త్వరలోనే సీఎం చంద్రబాబు గారి చేతుల మీదుగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయబోతోంది. పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా అనకాపల్లి వరకు నీటిని తరలించే ప్రక్రియను త్వరలోనే సీఎం ప్రారంభించనున్నారు. ఇది ఉత్తరాంధ్రకు వరం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను గుర్తించి, నిధులు కేటాయిస్తూ 2029 నాటికి వాటన్నింటినీ పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. జగన్ తన స్వార్థం కోసం, అనుయాయులకు దోచిపెట్టేందుకు రాయలసీమలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి తీరని ద్రోహం చేశారు. పోలవరం ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించి డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి, ప్రాజెక్టు వ్యయం పెరగడానికి కారణమయ్యారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే తలొగ్గి కళ్లు మూసుకుని నిద్రపోయి, ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. అన్నమయ్య ప్రాజెక్టులో ఇసుక దోపిడీ వల్ల గేట్లు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోతే జగన్ పట్టించుకోలేదు. పీఎం ఫసల్ బీమా యోజనకు గత ప్రభుత్వం పెట్టిన 1,900 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించి, రైతులకు మళ్లీ బీమా రక్షణ కల్పించింది. రైతులు, కౌలు రైతులకు ఏటా 20,000 ఆర్థిక సాయం అందిస్తున్నాం. మార్కెట్లో నష్టాలు వచ్చినప్పుడు చిత్తూరు మామిడి రైతులను, గుంటూరు మిర్చి రైతులను, పొగాకు రైతులను ప్రభుత్వం అదనపు నిధులు ఇచ్చి ఆదుకుంది. జే-ట్యాక్స్‌', అడ్డగోలు రెగ్యులేషన్లతో దోపిడీ చేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ అందిస్తూ ఆదుకుంటోంది. గతంలో వ్యవసాయాన్ని, సాగునీటి రంగాలను దోచుకున్న వైసీపీ నేతలు.. కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారి అబద్ధాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని మంత్రి స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, వైఎస్సార్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న న్యాయాన్ని వివరించారు. అసెంబ్లీలో 34 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే జగన్ కనీసం మద్దతు ఇవ్వకుండా పారిపోయారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి, దాదాపు 16,800 మంది బీసీల రాజకీయ అవకాశాలను కాలరాశారు. సొంత కేసుల కోసం ప్రభుత్వ ధనంతో కోట్లాది రూపాయల లాయర్లను పెట్టుకున్న జగన్, బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం కోర్టుల్లో ఒక్క సమర్థుడైన లాయర్‌ను కూడా నిలబెట్టలేదు. ఆనాడు బీసీల హక్కుల కోసం సుప్రీంకోర్టు వరకు పోరాడింది చంద్రబాబు నాయుడే. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బీసీల్లో రాజకీయ నాయకత్వాన్ని పెంచాలని, వారి సమస్యలను వారే ప్రశ్నించేలా చేయాలని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎంతోమందిని నాయకులుగా, కేంద్ర-రాష్ట్ర మంత్రులుగా తీర్చిదిద్దారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో దేశంలోనే మొదటిసారిగా ప్రత్యేక 'బీసీ సబ్-ప్లాన్' తీసుకొచ్చి నిధులు ఖర్చు చేస్తే, జగన్ తన ఐదేళ్ల పాలనలో దాదాపు రూ. లక్ష కోట్ల బీసీ నిధులను దారిమళ్లించి బీసీలకు తీవ్ర ద్రోహం చేశారు. బీసీ కులవృత్తులకు వెన్నుదన్నుగా నిలిచిన 'ఆదరణ' పథకాన్ని రద్దు చేసి వారి జీవనోపాధిని దెబ్బతీశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల భూములను బలవంతంగా లాక్కొని అన్యాయం చేశారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 300 మంది బీసీలను దారుణంగా ఊచకోత కోశారు. నడిరోడ్డుపై మాచర్లలో తోట చంద్రయ్య గొంతు కోసినప్పుడు, రేపల్లెలో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల అమాయక విద్యార్థి అమర్‌నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి సజీవ దహనం చేసినప్పుడు జగన్‌కు బీసీల సంక్షేమం గుర్తురాలేదా? ప్రశ్నించిన బీసీ నాయకులపై అక్రమ కేసులు, హత్య కేసులు బనాయించి జైళ్లకు పంపినప్పుడు మేము బీసీలమని జగన్‌కు కనిపించలేదా? బీసీ నేత గౌతు శిరీషపై వేధింపులు, అనేకమంది బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించినప్పుడు జగన్ సంక్షేమం ఎక్కడకు పోయింది? వైఎస్సార్‌సీపీ 11 రాజ్యసభ సీట్లలో కేవలం నలుగురికే అవకాశం ఇస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేటాయించిన 6 రాజ్యసభ స్థానాల్లో ఏకంగా 3 స్థానాలను (50%) బీసీ సోదరులకే ఇచ్చి చంద్రబాబు గౌరవించారు. జగన్ హయాంలో బీసీలను మంత్రులుగా చేసినా, వారిని కాళ్ల దగ్గర కూర్చోబెట్టుకుని అవమానించారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్‌ను వైవీ సుబ్బారెడ్డి కాళ్ల దగ్గర కూర్చోబెట్టిన ఘటన రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రమేయంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఆధారాలతో విచారణ చేస్తుంటే, దాన్ని బీసీలపై దాడిగా చిత్రీకరించడం హాస్యాస్పదం. రోడ్డు ప్రమాదంలో ఒక అమాయక యాదవ యువకుడు ప్రాణాలు కోల్పోతే, బాధితుడికి న్యాయం చేయాల్సింది పోయి కేసును తారుమారు చేసేందుకు మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు ప్రయత్నించడం దుర్మార్గం. నేరాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. బాబాయ్ హత్య నుంచి తాత్కాలికంగా తప్పించుకోవడానికి గొడ్డలి రాజకీయాలు, నాటకాలు ఆడితే ప్రకృతి ధర్మం తప్పక శిక్షిస్తుంది. బీసీలకు ఇచ్చిన పథకాలను రద్దు చేసి, వారిని అణచివేసిన జగన్మోహన్ రెడ్డికి బీసీల గురించి మాట్లాడే ఏ అర్హత లేదని మంత్రి స్పష్టం చేశారు.వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఆంధ్రప్రదేశ్ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును బలితీసుకుని, ఇప్పుడు ప్రెస్ మీట్లు పెట్టి అభూత కల్పనలు మాట్లాడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. విలీనం పేరుతో ఎయిడెడ్ పాఠశాలలను మూసివేసి, విద్యా వ్యవస్థను నాశనం చేసి యువత భవిష్యత్తుతో ఆడుకున్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ సంస్కృతిని విస్తరింపజేసింది వైఎస్సార్‌సీపీ నాయకులే. గుజరాత్ ముంద్రా పోర్టులో దొరికిన వేల కోట్ల డ్రగ్స్ మూలాలు కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి వైపే చూపించాయి. దాదాపు రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడి, కల్తీ, విషపూరిత మద్యంతో వేలాది మంది ప్రాణాలు తీశారు. హత్య చేసిన సొంత ఎమ్మెల్సీ అనంతబాబును కాపాడింది, తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో ఆడబిడ్డపై అఘాయిత్యం జరిగితే పట్టించుకోని చరిత్ర జగన్‌ది. సొంత బాబాయ్ హత్య కేసులో నిందితులను సీబీఐ అరెస్ట్ చేయకుండా అడ్డుకున్నది వాస్తవం కాదా? అద్దంకి ఘటనలో పోలీసులు ఇచ్చిన ఎఫ్ఐఆర్‌లోని సగం అంశాలను వక్రీకరించి జగన్ డ్రామాలు ఆడుతున్నారు. గంజాయి తరలింపుపై దాడి జరిగిన క్రమంలో నిందితుడు పారిపోతుంటే జరిగిన ఘటనను తప్పుదోవ పట్టిస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం ఇప్పటికే శాఖాపరమైన చర్యలు తీసుకుంది. తప్పు చేస్తే సొంత పార్టీ వారైనా, అధికారులైనా ఉపేక్షించేది లేదు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మూలాలను సమూలంగా పెకలించివేయడానికే ప్రత్యేకంగా 'ఈగల్' విభాగాన్ని ఏర్పాటు చేశాం. జగన్ పాలనలో భయపడి పారిపోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌ల చొరవతో దేశంలోనే 25% పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్‌కు ఆకర్షించి, సుమారు రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులకు బాటలు వేశాం.

---

# కరవుపై జగన్ ఆగ్రహం

- **డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు సమాధానం ఏదీ?**
- **లోటు వర్షపాతంతో రైతాంగం సంక్షోభంలోకి.. ప్రభుత్వంపై వైసీపీ అధినేత ధ్వజం**

**తాడేపల్లి: (విజన్ ఆంధ్ర)**

తాడేపల్లి: రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రరూపం దాల్చి రైతులు పంటలు నష్టపోతున్నా చంద్రబాబు ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 52 శాతం వర్షపాతం లోటు, 91 శాతం మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా రైతులను ఆదుకునే కనీస చర్యలు చేపట్టడం లేదని ధ్వజమెత్తారు. సాగునీరు ఇవ్వకుండా రైతులతో పెట్టుబడులు పెట్టించి, పంటలు ఎండిపోయిన తర్వాత కూడా పట్టించుకోని ఈ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమకు నీటి భద్రత, రైతులకు పంటల బీమా, గిట్టుబాటు ధర, కంటింజెన్సీ ప్రణాళిక వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతూ.. మరోవైపు బీసీలకు తాము కల్పించిన రాజకీయ ప్రాతి నిధ్యాన్ని, గంజాయి నియంత్రణలో తమ ప్రభుత్వ చర్యలను వివరించారు. చంద్రబాబు పాలనలో రైతులు, బీసీలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రజలు గమనించాలని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తీవ్రంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, రైతుల ఇబ్బందులు, కృష్ణా డెల్టారాయలసీమకు సాగునీటి సమస్య, రైతులకు పంటల బీమా, కంటింజెన్సీ ప్రణాళిక అమలు కాకపోవడం, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు కల్పించిన రాజకీయ ప్రాతినిధ్యం, బీసీ పథకాల రద్దు, బీసీ నేతలపై అక్రమ కేసులు, రాష్ట్రంలో గంజాయి మాఫియా విస్తరణ, అద్దంకి ఘటన తదితర అంశాలపై శ్రీ వైయస్ జగన్ మాట్లాడారు.బీసీలకు కల్పించిన రాజకీయ ప్రాతినిధ్యం, బీసీ పథకాల రద్దు, బీసీ నేతలపై అక్రమ కేసులు, రాష్ట్రంలో గంజాయి మాఫియా విస్తరణ, అద్దంకి ఘటన తదితర అంశాలపై శ్రీ వైయస్ జగన్ మాట్లాడారు.

మీడియా సమావేశంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏమన్నారంటే..

రాష్ట్రంలో కరువు తీవ్రతపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?

"ఇవాళ రాష్ట్రంలో కరువు ఎంత తీవ్రంగా ఉందన్నది మొట్టమొదట మనం అర్థం చేసుకోవాలి. ఆ తర్వాత ఇలాంటి కరువు తీవ్రతలో చంద్రబాబు నాయుడు గారు స్పందించిన తీరు ఎలా ఉందో అందరికీ అర్థమవుతుంది.

ఇంత తీవ్రంగా కరువు ఉన్నప్పటికీ, కరువు ఇంత తీవ్రంగా ఉందని, దానికి సంబంధించిన ప్రమాద సంకేతాలు కనిపిస్తున్నా కూడా చంద్రబాబు నాయుడు గారి నుంచి స్పందన కనిపించని పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో ఉంది.

జూన్, జూలై, ఆగస్టు 25, 26వ తేదీల వరకు తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం లోటు మైనస్ 52 శాతంగా ఉంది. కోస్తాంధ్రలో మైనస్ 47.18 శాతం, రాయలసీమలో మైనస్ 52.36 శాతం లోటు ఉంది. ఏ జిల్లా చూసినా లోటు కనిపిస్తున్న పరిస్థితి.

ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నా కూడా చంద్రబాబు నాయుడు గారు కుంభకర్ణుడిని తలపిస్తూ నిద్ర నటిస్తూనే ఉన్నారు తప్ప రైతులకు మంచి చేసే కార్యక్రమాలు ఇంతవరకు ఏవీ చేపట్టలేదు."

- 625 మండలాల్లో లోటు వర్షపాతం

"జూన్ నుంచి ఆగస్టు 26వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 394 మిల్లీమీటర్లు పడాల్సి ఉండగా, ఇప్పటివరకు 189.62 మిల్లీమీటర్లు మాత్రమే పడింది.

రాష్ట్రంలో 688 మండలాలకు గాను 625 మండలాల్లో లోటు వర్షపాతం కనిపిస్తోంది. అంటే 91 శాతం రాష్ట్రం లోటు వర్షపాతాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ 625 ప్రభావిత మండలాల్లో 434 మండలాల్లో మైనస్ 19 శాతానికి మించి లోటు వర్షపాతం ఉంది. మరో 191 మండలాల్లో పరిస్థితి తీవ్ర లోటుగా ఉంది.

జిల్లాల పరంగా చూస్తే 28 జిల్లాల్లోనూ లోటు వర్షపాతమే కనిపిస్తోంది."

- కృష్ణా డెల్టా రైతులను ప్రభుత్వం మోసం చేసింది

"ఖరీఫ్ సీజన్ జూన్‌లో ప్రారంభమవుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత జూలై 10న పంటలకు నీళ్లు ఇస్తామని చెబుతూ ప్రకాశం బ్యారేజీ లాకుల వద్ద నీళ్లు విడుదల చేస్తున్నట్లుగా పోజులు ఇచ్చి ఫొటోలు దిగి ప్రభుత్వంలోని మంత్రులు పబ్లిసిటీ స్టంట్ చేశారు.

వీళ్లను నమ్మి నీళ్లు ఇస్తారని కృష్ణా డెల్టా రైతులే కాకుండా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల రైతులు కూడా పెట్టుబడులు పెట్టారు. అష్టకష్టాలు పడి విత్తనాలు, ఎరువులు కొని నార్లు నాటి వ్యవసాయానికి వేగంగా అడుగులు వేశారు.

ఈరోజు వేసిన నార్లన్నీ ఎండిపోయిన పరిస్థితి. ప్రతి ఎకరాకు రైతు కనీసం రూ.15 వేల వరకు నష్టపోయిన పరిస్థితి కనిపిస్తోంది.

ఎల్‌నినో ప్రభావం ఉందని తెలుసు. జూన్‌లో డెఫిసిట్ వర్షాలు పడ్డాయని తెలుసు. జూన్‌లో 25 శాతం డెఫిసిట్ ఉందని, జూలై 10 నాటికి జూలై నెలలోనే 66 శాతం డెఫిసిట్ ఉందని కూడా తెలుసు.

మరి ఇలాంటి పరిస్థితుల్లో పోజులు ఇచ్చి, రైతులు నష్టపోయే పరిస్థితి ఎందుకు తీసుకొచ్చారు?"

- శ్రీశైలం నుంచి నీటిని ఎడాపెడా విడుదల చేస్తే రాయలసీమకు నీళ్లు ఎలా?

"రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇచ్చే విషయంలో చంద్రబాబు నాయుడు గారి దుర్మార్గం ఎంత దారుణంగా ఉందంటే.. శ్రీశైలంలో గరిష్ట నీటి మట్టం 885 అడుగులు.

ఆగస్టు 11వ తేదీన 879.50 అడుగులు, అంటే దాదాపు 880 అడుగులకు నీళ్లు వచ్చినా పోతిరెడ్డిపాడు ద్వారా కిందికి రాయలసీమ ప్రాజెక్టులకు సరిపడా నీళ్లు ఇవ్వడానికి చంద్రబాబు నాయుడుకు మనసు రాలేదు.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా శ్రీశైలం నుంచి నీళ్లు విడుదల చేయాలంటే 880 అడుగుల నీటి మట్టం ఉంటే 44 వేల క్యూసెక్కుల పూర్తి డిశ్చార్జి సామర్థ్యంతో నీళ్లు కిందికి వదలచ్చు.

ఇలాంటి పరిస్థితుల్లో ఈరోజు శ్రీశైలం నుంచి ఎడాపెడా కరెంటు జనరేషన్ కోసం 48 వేల క్యూసెక్కులు డ్రా చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో కేవలం 7 వేల క్యూసెక్కులు మాత్రమే ఉంది.

సెప్టెంబర్ 15 దాకానే వర్షాలు పడతాయి. 48 వేల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో, 7 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంటే నికరంగా దాదాపు 35 టీఎంసీల నీళ్లు శ్రీశైలం నుంచి ఖాళీ అవుతున్నాయి.

ఇదే పరిస్థితి కొనసాగితే మూడు వారాల్లోనే శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి మట్టం 854 అడుగుల దిగువకు చేరిపోతుంది.

ఆ తర్వాత రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది."

- రాయలసీమ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తక్కువ

"తెలుగుగంగ కాలువపై ఆధారపడిన వెలుగోడు, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టుల గ్రాస్ స్టోరేజ్ కెపాసిటీ 180 టీఎంసీలు. ఇప్పుడున్న నీళ్లు కేవలం 55 టీఎంసీలు మాత్రమే.

ఎస్ఆర్‌బీసీ, జీఎన్ఎస్ఎస్ కింద ఉన్న గోరుకల్లు, అవుకు, గండికోట, పైడిపాలెం, వామికొండ, సర్వరాయసాగర్, చిత్రావతి రిజర్వాయర్ల టోటల్ స్టోరేజ్ కెపాసిటీ 59 టీఎంసీలు. ఇప్పుడున్న నిల్వ కేవలం 31 టీఎంసీలు.

హెచ్ఎన్ఎస్ఎస్ కింద ఉన్న జీడిపల్లి, గొల్లపల్లి, చెర్లోపల్లి, పత్తికొండ, కృష్ణగిరి, అడవిపల్లి ప్రాజెక్టుల గ్రాస్ స్టోరేజ్ కెపాసిటీ 43 టీఎంసీలు. ఇప్పుడున్న నిల్వ కేవలం 4 టీఎంసీలు.

రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుంది. మరి శ్రీశైలం నుంచి ఎడాపెడా నీళ్లు ఈ మాదిరిగా తోడేస్తూ పోతే 854 అడుగుల కిందికి నీళ్లు పడిపోయిన తర్వాత రాయలసీమకు నీళ్లు ఎలా ఇస్తారు?"

- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎందుకు చేపట్టాం?

"ఇలాంటి పాలకులు ఉంటారు కాబట్టే రాయలసీమ లిఫ్ట్ అనేది ఒక ఇన్సూరెన్స్ ప్రాజెక్టు కింద రాయలసీమ ప్రజలకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో మేము కట్టడం మొదలెట్టాం.

ఇలాంటి పరిస్థితుల్లో మరోవైపు నాగార్జునసాగర్ చూద్దాం. నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి అయినా, కృష్ణా డెల్టా ప్రాంతానికి ప్రకాశం బ్యారేజీ నుంచి అయినా చంద్రబాబు నాయుడు ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వడం లేదు.

పులిచింతల ప్రాజెక్టు పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రాజెక్టు. ఈ పులిచింతల ప్రాజెక్టులో లెఫ్ట్, రైట్, సెంటర్ ఇల్లీగల్‌గా లిఫ్టులు పెడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్మాణాలు చేస్తుంటే చంద్రబాబు నాయుడు చోద్యం చూస్తున్నారు."

- రైతులకు పంటల బీమా ఎక్కడ?

"రైతులకు ఆర్థిక రక్షణగా ఉండే వైయస్ఆర్ ఉచిత పంటల బీమాను రద్దు చేసి రైతులకు తీవ్రమైన అన్యాయం చేశారు. ఇప్పుడు రైతులే ప్రీమియం భారాన్ని కట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

202223 ఖరీఫ్ సీజన్‌లో మా ప్రభుత్వ హయాంలో కోటి 18 లక్షల దరఖాస్తులు ఉచిత పంటల బీమాకు వర్తించాయి.

202627 ఖరీఫ్‌లో కేవలం 40 లక్షల దరఖాస్తులు మాత్రమే పంటల బీమా కిందకు వచ్చాయి. అది కూడా ఇన్సూరెన్స్ ప్రీమియం రైతులే కట్టుకుంటే తప్ప పరిస్థితి లేదు.

# దళితుల సంక్షేమంలో ప్రభుత్వాల వైఫల్యం : ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఫైర్





**ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతాల మధ్య చిచ్చు**

**దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా తొలగింపు అన్యాయం**

**సెప్టెంబర్ 10న విజయవాడలో దళితుల సింహగర్జనకు పిలుపు**

**పుట్టపర్తి, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు అది చేశాం, ఇది చేశాం అని గొప్పలు చెప్పుకుంటున్నాయే తప్ప ఆచరణలో పూర్తిగా విఫలమయ్యాయి. దళితుల హక్కులను కాలరాస్తున్నాయి" అని దండోరా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నిప్పులు చెరిగారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బుధవారం ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ కుల పెద్దల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ హయాంలో దళితుల సబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకే కేటాయించాలని అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. జీవో అయితే మరో ప్రభుత్వం వస్తే రద్దు చేసే అవకాశం ఉంటుందని, అందుకే చట్టం చేయడం జరిగిందన్నారు. చట్టం చేసిన ఎస్సీ, ఎస్టీ నిధులు ఎక్కడ, లెక్కలు చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ నిధులు దళితవాడలకే చెందాలని, గత పదేళ్లుగా ఏ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయలేదని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో దేశం మొత్తం ఒకే హిందూ జెండా కింద ఉండాలనే ఉద్దేశంతో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తోందని ఆరోపించారు. ఓసీలు, బీసీలు క్రిస్టియన్ లోకి మారితే వారి కుల హోదా అలాగే ఉంటుందని, కానీ దళితులు క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం తీవ్ర అన్యాయమన్నారు. హిందూ మతంలో ఉంటేనే ఎస్సీ హోదా ఉంటుందని చెప్పి హిందూ మతాన్ని దళితులపై రుద్దడం సరికాదన్నారు. దళితుల హక్కుల సాధన కోసం వచ్చే నెల సెప్టెంబర్ 10న విజయవాడ ధర్నా చౌక్ లో లక్షలాది మందితో "దళిత సింహగర్జన" కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి వై.భీమలింగ, రాష్ట్ర నాయకులు ఎంవైపి ఓబులేష్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే గురుమూర్తి, సత్యసాయి జిల్లా కన్వీనర్ ఓబుల్ కుమార్, సంజీవ్, మాతంగి ఓబులేసు (భయ్యా), నాయకులు నాగభూషణం, గంగాధర్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఐ వి /ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




**కదిరి, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నిజాంవలి కాలనీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జన జాగృతి కదిరి హె చ్ ఐ వి /ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. హెచ్ ఐ వి. నివారణ పద్ధతులు, పరీక్ష మరియు చికిత్స గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. కళంకాన్ని తగ్గించడం, సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడం మరియు ప్రజలు పరీక్షలు చేయించుకుని సేవలను పొందేలా ప్రోత్సహించడం హె చ్ ఐ వి/ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, నివారణ చర్యలు వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమని ప్రాజెక్ట్ మేనేజర్ ఇ. శ్రీనివాసలు తెలిపారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి, క్యూ అర్ కోడ్ గురంచి విద్యార్థులకు కు వివరించారు. ఈ కార్యక్రమం లో జనజాగృతి ప్రాజెక్ట్ మేనేజర్ ఇ.శ్రీనివాసాలు, ఓ ఆర్ డబ్ల్యు ఆంజనేయులు నాయక్, శ్రీవాణి, శిల్ప పి ఈ.లు మరియు నిజాంవలి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# కష్టకాలంలో అండగా నిలిచిన మెట్టుకూరు శ్రీహరి రెడ్డి

**ఏటూరు చిన్న కొండయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం**





**ఆత్మకూరు, ఆగస్టు 26 ( (విజన్ ఆంధ్ర) విలేకరి)**
(విజన్ ఆంధ్ర) మండలం లింగంగుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఏటూరు చిన్న కొండయ్య కుటుంబానికి మెట్టుకూరు బ్రదర్స్ అండగా నిలిచారు. పెద్దకర్మ నిర్వహణకు మెట్టుకూరు చేయూత ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించారు.
నెల్లూరు డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, (విజన్ ఆంధ్ర) మండల టీడీపీ కన్వీనర్ మెట్టుకూరు కృష్ణారెడ్డి సూచనల మేరకు ఎన్ ఆర్ ఐ మెట్టుకూరు శ్రీహరి రెడ్డి సహకారంతో బుధవారం ఏటూరు చిన్న కొండయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మెట్టుకూరు శ్రీహరి రెడ్డి సోదరుడు, లింగంగుంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ మెట్టుకూరు సుబ్బారెడ్డి, మెట్టుకూరు పద్మనాభరెడ్డి, ఇండియన్ హ్యూమన్ రైట్స్ & ఆర్టీఐ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ కానగల వెంకట రమణయ్య చేతుల మీదుగా ఈ సహాయాన్ని కొండయ్య భార్య ఏటూరు పెంచలమ్మ మరియు వారి కుమారులకు అందించడం జరిగింది. ఏటూరు చిన్న కొండయ్య, ఏటూరు పెంచలమ్మ దంపతులు గత 35 సంవత్సరాలుగా లింగంగుంట గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో భక్తిశ్రద్ధలతో సేవలందిస్తూ వచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. శ్రీరామచంద్రుని పట్ల అపారమైన భక్తి, అంకితభావంతో ఆలయ సేవలో భాగస్వాములైన చిన్న కొండయ్య మృతి పట్ల మెట్టుకూరు బ్రదర్స్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ఈ సహాయం అందించినట్లు వారు తెలిపారు. ఏటూరు చిన్న కొండయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన మెట్టుకూరు బ్రదర్స్, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కష్టకాలంలో తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. (విజన్ ఆంధ్ర) మండలంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మెట్టుకూరు బ్రదర్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# పగలు పెయింటర్.. రాత్రి దొంగ
# గజదొంగను అరెస్ట్ చేసిన పోలీసులు!



**కడప, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
కడప, అన్నమయ్య, కర్నూలు జిల్లాల్లో 15 చోరీలకు పాల్పడిన గజదొంగ షేక్ నౌమాన్ అరెస్ట్. 84.76 గ్రాముల బంగారం, కెటిఎం బైక్ స్వాధీనం.
పగటి పూట ఫెయింటర్ గా పనిచేస్తూ.. రాత్రి పూట చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లాల గజదొంగను కడప జిల్లా వీరబల్లి పోలీసులు అరెస్టు చేశారు. కడప, అన్నమయ్య, కర్నూల్ జిల్లాలలో వరస చోరీలకు పాల్పడుతున్న ఘరాన దొంగ ను కడప జిల్లా వీరబల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 84.76 గ్రాముల బంగారు నగలు, కేటియం బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు కడప జిల్లా సుండుపల్లి మండలం జీకే రాచపల్లె కు చెందిన షేక్ నౌమాన్ అలియాస్ మస్తాన్ గా పోలీసులు గుర్తించారు.
కడప జిల్లా వీరబల్లి పోలీస్ స్టేషన్ లో సుండుపల్లి సీఐ సురేష్ రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. నిందితుడు ప్రొద్దుటూరు, రాయచోటి ప్రాంతాలను కేంద్రాలుగా ఎంచుకుని వరస దొంగతనాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. నిందితుడు ఆగస్టు 10వ తేదీన వీరబల్లి మండలం, వంగిమళ్ళ గ్రామం, దుగనపల్లెలో మల్లూరు రెడ్డెమ్మ ఇంట్లో జరిగిన చోరీ కేసులో వీరబల్లి పోలీసులకు పట్టుబడ్డాడు. పగటి పూట పెయింటర్ గా పనిచేస్తూ.. రాత్రి పూట దొంగతనాలకు పాల్పడే వాడన్నారు. నిందితుడికి తల్లిదండ్రులు లేక పోవడంతో జులాయిగా మారి జల్సాలకు అలవాటు పడ్డాడని తెలిపారు.
నిందితుడు షేక్ నౌమాన్ అలియాస్ మస్తాన్ అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో 4, కర్నూలు జిల్లాలోని బనగానపల్లిలో 1, కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో 6, చిన్నచౌక్ లో 1, సీకే దిన్నె లో 1, యర్రగుంట్ల లో 1, వీరబల్లిలో 1 మొత్తం 15 చోరీ కేసులలో ముద్దాయిగా ఉన్నాడని వివరించారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసిన వీరబల్లి ఎస్ఐ సుస్మిత, పోలీస్ సిబ్బందిని సీఐ సురేష్ రెడ్డి అభినందించారు.

# తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జ్‌గా గుల్లోల శంకర్‌యాదవ్

## - పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం.. మళ్లీ పగ్గాలు అప్పగింత



**తంబళ్లపల్లె, ఆగస్టు 26 ( (విజన్ ఆంధ్ర) ప్రత్యేక ప్రతినిధి) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్‌గా గుల్లోల శంకర్‌యాదవ్‌ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. దీంతో తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ రాజకీయ సమీకరణాలు మరోసారి ఆసక్తికరంగా మారాయి. గుల్లోల శంకర్‌యాదవ్‌కు తంబళ్లపల్లె నియోజకవర్గ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధించారు. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీడీపీలో చేరిన శంకర్‌యాదవ్ 2014 ఎన్నికల్లో తంబళ్లపల్లె నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో ఆయన ఓటమిని ఎదుర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా జయచంద్రారెడ్డిని బరిలోకి దింపారు. అయితే ఆ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పరాజయం పాలయ్యారు. అనంతరం జయచంద్రారెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్‌గా కొనసాగారు. అయితే ములకలచెరువు మద్యం వ్యవహారానికి సంబంధించి ఆరోపణలు, పార్టీ అంతర్గత పరిణామాల నేపథ్యంలో జయచంద్రారెడ్డిపై టీడీపీ అధిష్ఠానం చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాల అనంతరం తంబళ్లపల్లె నియోజకవర్గానికి కొత్త ఇన్‌చార్జ్ నియామకంపై కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధిష్ఠానం తాజా నిర్ణయంతో గుల్లోల శంకర్‌యాదవ్‌కు మరోసారి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉన్న శంకర్‌యాదవ్ నాయకత్వంలో తంబళ్లపల్లెలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీడీపీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. మళ్లీ తనదైన శైలిలో పార్టీని సమన్వయం చేస్తూ కేడర్‌ను ఏకతాటిపైకి తీసుకురావడం, నియోజకవర్గంలో పార్టీ బలాన్ని పెంచడం శంకర్‌యాదవ్ ముందున్న ప్రధాన సవాలుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# రేబిస్ ప్రాణాంతకం వ్యాక్సిన్ తో నివారణ సాధ్యం



**తలుపుల, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
రేబిస్ వ్యాధి ప్రాణాంతకం కానీ బాధితుడు సత్వర చికిత్సతో నివారణ సాధ్యమని అన్నమయ్య జిల్లా తలుపుల పి.హెచ్.సి ప్రదానవైద్యాధికారి డా:శ్రీ గిరీష అన్నారు. బుధవారం డా:శ్రీగిరీష పి.హెచ్.సి తలుపులలో "రేబిస్ ప్రాణాంతకం సత్వర చికిత్సతో నివారణ సాధ్యం" గూర్చి వివరిస్తూ, రేబిస్ వ్యాధి కారక వైరస్ కలిగిన కుక్క మరియు ఇతర జంతువులు కరవడం వల్ల మనిషికి ఈ వ్యాధి వారం రోజులనుండి రెండు సంవత్సరాలలోపు వ్యాధిలక్షణాలు బయట పడవచ్చునని,కేంద్ర నాడి వ్యవస్థపై తీవ్ర చెడు ప్రభావాన్ని చూపే రేబిస్ ప్రాణాంతకం అని, రేబిస్ వ్యాధి అటాక్ అయితే మరణమే తథ్యం అని, ముందస్తు నివారణ ఒక్కటే మార్గం. నివారణకు పూర్తి టీకా పథకం పి.హెచ్.సి తలుపులలో అందుబాటులో ఉందని, కుక్క కాటుకు గురైన తక్షణమే బాధితుడు డాక్టర్ సలహా మేరకు 0,రోజు3,రోజు7,రోజు14,రోజు మరియు 28 రోజు తప్పనిసరి "ఏ.ఆర్.వి" వాక్సిన్(టీకా) తీసుకోవాలని డా: శ్రీగిరిష అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ ఇ ఓ కొండయ్య పాల్గొన్నారు.

# సిమ్స్ మరియు NYPSN ఆధ్వర్యంలో హోరా హోరీగా స్నేహపూర్వక టీచర్స్ వాలీబాల్ టోర్నమెంట్



**కదిరి, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా NYPSN వ్యవస్థాపక చైర్మన్ మరియు సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసిన్ ఖాన్ సౌజన్యంతో జిల్లా స్థాయి టీచర్స్ వాలీబాల్ టోర్నమెంట్ హోరాహోరీగా జరిగింది. కదిరి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రుద్రం రెడ్డి అధ్యక్షతన జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ అతిథి గా విచ్చేసిన నిసార్ యాసిన్ పాల్గొని ఉపాధ్యాయులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరికొన్ని సేవా అవకాశాలను కల్పించాలని కోరారు. విద్యాభివృద్ధి కి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.
అనంతరం 11 జట్లకు 28 వేల రూపాయల విలువ చేసే జెర్సీలను(టి.షర్ట్స్) అందచేశారు. ప్రధానోపాధ్యాయులు వేంకటాచలం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇటువంటి క్రీడలు నిర్వహించి వారిని ఓ చోట చేర్చి వారిలో ఐకమత్యం మరియు పరిచయాలకు అవకాశం కల్పించినందుకు నిసార్ యాసిన్ మరియు వాలీబాల్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు. మొత్తం 11 జట్లు పోటీ పడగ గాండ్లపెంట జట్టు మరియు కదిరి జట్లు ఫైనల్ కు చేరాయి. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున టాస్ ఎగురవేసి మ్యాచ్ ప్రారంభించారు. రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. గాండ్లపెంట జట్టు విజయం సాధించింది. వీరికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 05 తేదీన ట్రోఫీలను NYPSN వ్యవస్థాపకుడు నిసార్ యాసిన్ తాయి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో బహుకరిస్తారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఖాదర్ వలి, నిర్వాహకులు హరిప్రసాద్, బాబాజాన్,సందీప్,రాయుడు,హరూన్,బాబా ఫక్రుద్దీన్, నాగరాజు, కుంచెపు శ్రీనివాసులు, ఆజమ్ బాషా, అశ్వర్థ, రబ్బాని, ముబారక్, రఫీ, తో పాటు వివిధ సంఘాల యూనియన్ నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆత్మీయ శ్రద్ధాంజలి ఘటించిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హైకోర్టు అడ్వకేట్




**సోమందేపల్లి ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)**
మండలం చల్లాపల్లి గ్రామానికి చెందిన ఎర్ర తిమ్మన్న మునియప్ప గారి మృతి విషయం తెలుసుకున్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రామకృష్ణ గారు, పలువురు పెద్దలు, నాయకులు చల్లాపల్లి గ్రామానికి చేరుకుని మునియప్ప పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మరియు గౌరవాధ్యక్షులు రోద్దం బాబు ప్రధాన కార్యదర్శి రవికుమార్, ట్రెజరర్ రామాంజనేయులు, రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లాపల్లి ఈశ్వర్, సోమందేపల్లి రామాంజనేయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మచిలీపట్నం సముద్ర తీరంలో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల వినాయకుని మట్టి విగ్రహానికి మట్టి సేకరణ కార్యక్రమం ఎంతో విశిష్టమైనది ,:: మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్



**మచిలీపట్నం, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
వినాయక ఉత్సవాలలో భాగంగా మచిలీపట్నం సముద్రతీరంలోమంత్రి కొల్లు రవీంద్రగారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మట్టి విగ్రహ ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా మట్టి సేకరణలో భాగంగా బుధవారం ఉయ్యూరులో మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ మట్టిని అందజేసినారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ మరియు మన సంప్రదాయాల పరిరక్షణ అనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల మట్టి వినాయకుని విగ్రహానికి ఉయ్యూరు ప్రజలందరి తరపున మట్టిని అందజేయడం జరిగిందని అన్నారు,అదేవిధంగా ఈ విగ్రహానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా అమరావతి మట్టిని అందజేయనున్నారని మంత్రి నారా లోకేష్ ఇంటి నుండి పవిత్ర మట్టిని అందజేశారని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యరిస్ రసాయనరంగులతో తయారయ్యే విగ్రహాలు బదులుగా సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను తయారు చేసి పూజించడం మన సంస్కృతి , సాంప్రదాయం మాత్రమే కాదు పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యత అని అన్నారు, ముఖ్యంగా యువత ఈ పవిత్ర కార్యక్రమంలో ముందుండి భాగస్వామిలు తాగడం ఎంతో ఆనందకరమైన అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి కుమార్ ,మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, టిడిపి నాయకులు మురాల అయ్యా, మీసాల అప్పలనాయుడు, శ్రీకాంత్, వెంకట్, సుబ్బారావు, లోకేష్ ,శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సాదత్ అలీ ఖాన్



**కదిరి, ఆగస్టు,26, (విజన్ ఆంధ్ర)**
తాడేపల్లి కేంద్ర కార్యాలయ ఉత్తర్వుల మేరకు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి గా ప్రముఖ వ్యాపార వేత్త K. సాధాత్ అలీఖాన్ గారికి, మరియు రాష్ట్ర మైనారిటీ సంయుక్త కార్యదర్శి గాషేక్.అబుబకర్ (అబు మొబైల్స్ )గారిని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వై యస్. జగన్ మోహన్ రెడ్డి గారు,దీనికి సహకరించిన మన సమన్వయ కర్త బియస్. మాక్బుల్ ని ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన సాధాత్ అలీఖాన్ , మరియు అబు బకర్ (అబు మొబైల్స్ )

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం 27-8-2026

## సింగపూర్ విద్యా పర్యటనకు ఉపాధ్యాయుడి ఎంపిక



**(విజన్ ఆంధ్ర) రాయికల్,ఆగస్టు 26:**
విదేశీ విద్యా అధ్యయన పర్యటనకు రాయికల్ మండలానికి చెందిన ఉపాధ్యాయుడు ఎంపికయ్యారు. కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కడకుంట్ల అభయ్‌రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్యా అధ్యయన కార్యక్రమంలో భాగంగా సింగపూర్ పర్యటనకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 19 నుంచి 26 వరకు జరిగే ఈ పర్యటనలో సింగపూర్‌లో అమలవుతున్న ఉత్తమ బోధనా విధానాలు, విద్యా వ్యవస్థను అధ్యయనం చేయనున్నారు. అక్కడి వినూత్న బోధనా పద్ధతులను పరిశీలించి, వాటిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ సందర్భంగా అభయ్‌రాజ్‌ను జిల్లా విద్యాధికారి రాము, రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు, మండల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. విదేశీ విద్యా పర్యటనకు స్థానిక ఉపాధ్యాయుడు ఎంపిక కావడం పట్ల మండలంలో హర్షం వ్యక్తమవుతోంది.

## ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**తాండూర్, (విజన్ ఆంధ్ర), ఆగస్టు 26:**
ఇస్లాం మత చివరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సాహెబ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈద్-ఏ-మిలాద్-ఉన్-నబీ వేడుకలను తాండూర్ మండల కేంద్రంతో పాటు ఐబీలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐబీలో ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రవక్త ముహమ్మద్ సాహెబ్ సందేశాలను స్మరించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాండూర్ సీఐ దేవయ్య ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, యువకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### నల్లబెల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు



**(విజన్ ఆంధ్ర),నల్లబెల్లి :**
పేద ప్రజలకు ప్రభుత్వ రేషన్ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నల్లబెల్లి మండలంలో కొనసాగింది. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని లేంకాలపల్లి, నల్లబెల్లి, గోవిందాపురం, కన్నారావుపేట, బుచ్చిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీల్లో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. నల్లబెల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రఘుపతిరావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో గతంలో వేలిముద్రలు పడకపోవడం, ఓటీపీ వంటి సాంకేతిక సమస్యలతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ఈ సమస్యలకు పరిష్కారంగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు చార్ల శివారెడ్డి, జిల్లా మునేందర్, బత్తిని మల్లయ్య, బుచ్చిరెడ్డిపల్లి సర్పంచ్ భూక్య భద్రమ్మ, మండల ఆర్ఐ కృష్ణస్వామి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దూరి తిరుపతిరావు, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గద్దల సురేష్, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంజునాథపురం కాలనీ సమస్యలు పరిష్కరించండి

### - ములుగు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కాలనీ ఓనర్స్,కమిటీ



**(విజన్ ఆంధ్ర),ములుగు:**
జిల్లా కేంద్రం మంజునాథపురం కాలనిలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంజునాథపురం కాలనీ కమిటీ,ఓనర్స్ ప్రతినిధులు ములుగు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంజునాథపురం కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే కాలనీలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని,వీధిలైట్లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో నెలకొన్న ఇతర సమస్యలను కూడా వివరించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు మంజునాథపురం కాలనీ కమిటీ సభ్యులు తెలిపారు.

## కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకుడు హార్డికర్ వర్ధంతి




**తాండూర్, (విజన్ ఆంధ్ర), ఆగస్టు 26:**
కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్.ఎస్. హార్డికర్ (నారాయణ్ సుబ్బారావు హార్డికర్) వర్ధంతి వేడుకలను తాండూర్ లో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సేవాదళ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇందూరి గట్టయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డా. పెద్దబోయిన శంకర్, ఉపాధ్యక్షులు మొమీన్ అలీ, నాయకులు కట్కాల మల్లేష్, పెద్దబోయిన రవీందర్, రాజేశం, ప్రణీత్ మేడి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకల్లో దేశ రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

### ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ పిలుపు





**(విజన్ ఆంధ్ర) రాయికల్,ఆగస్టు 26:**
ప్రపంచ దేశాలన్నీ నేడు భారత్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం దిశగా దేశం వేగంగా ప్రయాణిస్తోందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న తిరుమల్ జీ మాట్లాడుతూ దేశ ఔన్నత్యం, అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సమాజం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఆడపిల్లలు లవ్ జిహాద్ వంటి మోసపూరిత పరిణామాల బారిన పడకుండా కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. భారతదేశంలోని ఆరు లక్షల గ్రామాల్లో నిత్య శాఖలు నిర్వహించే లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతి గ్రామంలో శాఖ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని స్వయంసేవకులకు పిలుపునిచ్చారు.
ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని పూర్తిగా నేర్చుకోవాలని, కుటుంబ రక్షణతో పాటు దేశ రక్షణను కూడా తన బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక ఐక్యతతో సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు, విద్యార్థులు,రాయికల్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు మహాధర్నా

## సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో పీఆర్టీయూ టీఎస్ ధర్నా





### రాయికల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**(విజన్ ఆంధ్ర) రాయికల్,ఆగస్టు 26:**
అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు బోయినపెల్లి ఆనంద్‌రావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రాయికల్‌లో బుధవారం నిర్వహించిన పీఆర్టీయూ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశంలో వారు మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పదేళ్ల సేవలకు సన్మానం:**
రాయికల్ మండలంలో గత పది సంవత్సరాలుగా సంఘ బలోపేతానికి కృషి చేసిన మాజీ అధ్యక్షుడు రాపర్తి నర్సయ్యను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కన్నవేని మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, జాదవ్ వసంతరావు, రాజ్ మహమ్మద్, జగిత్యాల రూరల్ అధ్యక్షుడు రాచర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఏకగ్రీవం**
పీఆర్టీయూ టీఎస్ రాయికల్ మండల అధ్యక్షుడిగా అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శిగా దొంతి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా కడకుంట్ల అభయ్‌రాజ్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా గుండేటి తరంగిణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చిలివేరి రమేష్, గాజుల కిరణ్, మహిళా ఉపాధ్యక్షులుగా సంగర్తి శోభ, కొక్కుల సుజాత, కార్యదర్శులుగా నాంపల్లి హరికృష్ణ, ఏలేటి ప్రతాప్, మహిళా కార్యదర్శులుగా పర్లపల్లి స్వర్ణలత, పొన్నాల ప్రవళికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బంజారా సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ: మంత్రి సీతక్క





**(విజన్ ఆంధ్ర), జేడీ మల్లంపల్లి:**
ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై బంజారా సోదర సోదరీమణులతో ఆత్మీయంగా ముచ్చటించి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రత్యేకమైన గుర్తింపు కలిగి ఉందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న బంజారా ఆచారాలు,సాంస్కృతిక విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బంజారా సమాజ సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారు సమర్పించిన వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తీజ్ వేడుకల్లో బంజారా మహిళలు, యువత సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. దీంతో రామచంద్రపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,పీఏసీఎస్ చైర్మన్ బొక్కా సత్తిరెడ్డి,ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,బంజారా సంఘం నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా మూర్తి స్ఫూర్తితో ఆశా వర్కర్లకు ఘన సన్మానం



**(విజన్ ఆంధ్ర) రాయికల్,ఆగస్టు 26:**
మానవతా మూర్తి మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు. సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిస్సా ఆశయాలను స్మరించుకుంటూ,ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న ఆశా వర్కర్ల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ,మదర్ థెరిస్సా అనాథలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, నిరాశ్రయులు, కుష్టు రోగుల సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. కులమత భేదాలకు అతీతంగా ప్రతి మనిషిలో మానవత్వాన్ని చూసి సేవ చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. అదే సేవా స్ఫూర్తితో ఆశా వర్కర్లు పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేస్తున్నారని తెలిపారు. పిల్లలు, గర్భిణులు, వృద్ధులు, పేదలకు ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వారు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో చార్టర్డ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,సెక్రటరీ కనపర్తి శ్రీనివాస్, ట్రెజరర్ సుధవేని మురళీగౌడ్, మ్యాకల రమేష్,మచ్చ శేఖర్, ఆడెపురం ప్రసాద్, దాసరి గంగాధర్, సంకోజు అశోక్, పులి రమేష్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సామల సత్యనారాయణ, బుర్ల మహేష్,ఎద్దండి దివాకర్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిదర్శనం మదర్ థెరిసా సేవలు



**(విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి:**
మరణశయ్యపై ఉన్న అనాథలు, పేదలు దిక్కులేకుండా చనిపోకూడదనే ఉద్దేశంతో మదర్ థెరిసా స్థాపించిన సంస్థలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనాలని హెచ్‌సీయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
బుధవారం మాదాపూర్ స్వాతి హైస్కూల్‌లో కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షతన మదర్ థెరిసా జయంతి వేడుకలు నిర్వహించారు.
మానవ సేవే మాధవ సేవగా భావించి సమాజంలో అట్టడుగు వర్గాల కోసం థెరిసా చేసిన కృషిని వెంకటేశ్వరరావు, రాగం మల్లికార్జున యాదవ్, ప్రిన్సిపాల్ చంద్రిక గుర్తుచేశారు.
ఇదే స్ఫూర్తితో సమాజంలో వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేస్తున్న ఎం. అరుణ, ఎం. వెంకటరావు, డాక్టర్ కె. అరుణశ్రీ, డాక్టర్ రాజ్ కుమార్ లట్టుపల్లి, జి.ఎస్.డి. గుప్తాలను గుర్తించి నిర్వాహకులు సేవారత్న పురస్కారాలతో ఘనంగా సత్కరించారు.
పురస్కార గ్రహీతలు స్పందిస్తూ ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, రామన్న, డి.వి.కె.రావు, సుబ్బారావు, వాణీ సాంబశివరావు, విష్ణు ప్రసాద్, పాలం శీను, శివరాం రెడ్డి, బాలన్న, సాంబశివరావు, శాంతి కుమార్, లతాగుప్త, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శేరిపల్లిలో ప్రభుత్వ పాఠశాలకు అదనపు గదులు



**శ్రీరంగాపూర్ ఆగస్టు 26 ((విజన్ ఆంధ్ర))**
శ్రీరంగాపురం మండలం శేరిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తుల సహకారంతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలో ఐదు తరగతులకు 120 మంది విద్యార్థులు ఉండగా, కేవలం రెండు గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యను హెచ్ఎం, ఉపాధ్యాయులు గ్రామస్తుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన గ్రామ ఉద్యోగులు, ప్రజలు రూ.1.90 లక్షలు సమకూర్చి రెండు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేశారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో తరగతి గదుల కొరత తీరడంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కలగనుంది.

# నంద్యాలలో ఐదు రోజులపాటు ఘనంగా వినాయక చవితి వేడుకలు

## రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామకృష్ణారెడ్డి



**నంద్యాల ప్రతినిధి (విజన్ ఆంధ్ర)**
నంద్యాల పట్టణంలో ఐదు రోజులపాటు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు గణేష్ కేంద్ర సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి వెల్లడించారు.నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గణేష్ కేంద్ర సమితి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక చవితి వేడుకల నిర్వహణతో పాటు గణేష్ విగ్రహాల నిమజ్జనానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గణేష్ కేంద్ర సమితి ముద్రించిన కరపత్రాలు, జెండాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూరాష్ట్ర గణేష్ కేంద్ర సమితి ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, భక్తిభావం ఉట్టిపడేలా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మండల స్థాయిలో మూడు రోజులపాటు, నంద్యాల పట్టణంలో ఐదు రోజులపాటు వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు.ప్రతి హిందువు హృదయాన్ని తాకేలా, భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించేందుకు సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సంబంధిత శాఖల సమన్వయంతో సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో గణేష్ కేంద్ర సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి నార్ల మహేశ్వర్‌రెడ్డి, కోశాధికారి దండు వెంకటేశ్వర్లు, నాగ దీపు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఘనంగా జష్నే ఈద్ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ..

## బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.



**(విజన్ ఆంధ్ర)పటాన్‌చెరు**
పట్టణం లో మిలాద్-ఉన్-నబీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. వెంకటేశ్వర థియేటర్ వద్ద.ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న వారికి శీతల పానీయాలు, తాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సహనం, సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. శాంతి, ఐక్యత, మానవత్వం, సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. జష్నే ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు, యువతకు మాద్రి పృథ్వీరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

## మదర్ థెరిస్సా ఆశ్రమంలో చెట్టి సురేష్ ఆధ్వర్యంలో వేడుకలు



**అశ్వాపురం-భద్రాద్రి కొత్తగూడెం (విజన్ ఆంధ్ర)**
అశ్వాపురం మండల కేంద్రంలోని మదర్ థెరిసా ఆశ్రమంలో మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు...పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్టి సురేష్ మాట్లాడుతూ.. మదర్ థెరిసా తన జీవితాన్ని పేదలు, అనాథలు, నిరాశ్రయులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి సేవకు అంకితం చేశారని అన్నారు..మానవ సేవే మాధవ సేవగా భావించి, కుల, మతాలకు అతీతంగా సేవలందించిన మదర్ థెరిసా ఆశయాలు నేటి సమాజానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు... ప్రతి ఒక్కరూ మదర్ థెరిసా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్ మార్త, సిస్టర్ మినోతి,కరకపల్లి డేవిడ్, షేక్ షారుక్, ఉండేటి రాజేష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు...

# దమ్మపేట మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే జారే





**దమ్మపేట,(విజన్ ఆంధ్ర) న్యూస్ ఆగస్టు 26:**
దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వివిధ గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.
మండలంలోని జగ్గారం గ్రామంలో కూరం నాగరాజుకి దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న బ్యాటరీతో చార్జింగ్ చేసుకుని నడిచే నాలుగు చక్రాల వాహనాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.అనంతరం పట్వారిగూడెం గ్రామంలో శ్రీరాముల శ్రీనివాసాచారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు.నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.
ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం బాలరాజుగూడెం గ్రామంలో కుర్సం వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు.నూతన దంపతులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో ఘన వ్యర్థాల నిర్వహణ పై అవగాహన

## 4 రకాల చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం



**(విజన్ ఆంధ్ర)ఆగస్ట్ 26:సోన్ మండలం,కడ్తాల్ గ్రామం,**
ఎంపీడీఓ మాట్లాడుతు, ఈరోజు కడ్తాల్ గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ లో భాగంగా గ్రామ ప్రజలకు 4 రకాల చెత్త బుట్టలు అనగా తడి చెత్త పొడి చెత్త సానిటేషన్ చెత్త స్పెషల్ కేర్ సానిటేషన్ చేత లకు సంబంధించి పంపిణీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా గ్రామ ప్రజలకు ఘన వ్యర్థ నిర్వహణ సుప్రీంకోర్టు జారీ చేసిన నిబంధనలు తెలియజేయడం జరిగింది తప్పనిసరిగా నాలుగు రకాల ఘన వ్యర్థాలను నాలుగు రకాల డస్ట్ బిన్ల లో వేయుటకు మరియు గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా ఉంచుటకు కోరడం జరిగింది
స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ (SBM-G) లో భాగంగా మరియు గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈరోజు కడ్తాల్ గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.
గ్రామాన్ని సంపూర్ణ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి ఇంటికి 4 రకాల చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగింది
**ఆకుపచ్చ బుట్ట - తడి చెత్త**
వంటగది వ్యర్థాలు, కుళ్ళిపోయిన కూరగాయలు, పండ్ల తొక్కలు, మిగిలిపోయిన అన్నం, ఆకులు, పూలు వంటివి. దీని నుండి వర్మీ కంపోస్ట్ తయారు చేస్తారు.
**నీలం బుట్ట - పొడి చెత్త**
ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, అట్ట పెట్టెలు, గాజు సీసాలు, రబ్బరు, ఇనుము, పాత బట్టలు వంటివి. వీటిని రీసైక్లింగ్ కేంద్రానికి తరలిస్తారు.
**నలుపు బుట్ట - సానిటేషన్ వేస్ట్**
వాడిన మాస్కులు, గ్లౌజులు, బ్యాండేజీలు వంటివి.
ఎరుపు బుట్ట - స్పెషల్ కేర్ హానికర వ్యర్థాలు
శానిటరీ నాప్కిన్లు, డైపర్లు, వాడిన సిరంజిలు, మందుల ఖాళీ స్ట్రిప్స్, పెయింట్ డబ్బాలు, బ్యాటరీలు, ట్యూబ్ లైట్లు వంటివి.
ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు సుప్రీంకోర్టు జారీ చేసిన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు - 2016 ప్రకారం ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఇంటి వద్దనే చెత్తను వేరు చేయాలని తెలియజేశారు. చెత్తను వేరు చేయకుండా రోడ్లపై, డ్రైనేజీలలో వేయడం చట్టరీత్యా నేరమని, గ్రామపంచాయతీ జరిమానా విధించే అవకాశం ఉందని అన్నారు
ప్రతిరోజూ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఆటో వచ్చినప్పుడు వేరు చేసిన 4 రకాల చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, గ్రామంలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో .ఎంపీడీఓ రామకృష్ణ,ఎంపీఓ జ్యోతి, సర్పంచ్ గుర్రం రాము,వార్డు సభ్యులు డ్వాక్రా గ్రూప్ మహిళలు పంచాయతి కార్యదర్శి సమయ తసికి ,పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసం స్థలపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్ యూ




**కడప ఎడ్యుకేషన్ ఆగస్టు 26: (విజన్ ఆంధ్ర)**
గత 26న రాష్ట్ర వ్యాప్తంగా మిలాద్ ఉన్‌నబీ సందర్భంగా ప్రభుత్వం ప్రకటిం చిన సెలవును అన్ని విద్యాసం స్థలు తప్పనిసరిగా పాటించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షు డు ఎం. అంక న్న డిమాండ్ చేశారు. బుధవారం కడపలోని ఆయూనియన్ రాయలసీమ ప్రాం తీయ కా ర్యాలయంలో మాట్లాడుతూ, సెలవు రోజున విద్యార్థులను తరగతులకు పిలిపించడం, టీచర్లను విధుల కు, శిక్షణ కార్య క్రమాలకు హాజ రు కావాలని ఒత్తిడి చేయడం వెంటనే నిలిపి వేయాలని కోరా రు. కడప, అన్న మయ్య జిల్లాల తో పాటు కడప, బద్వేల్, జమ్మ లమడుగు, ప్రొద్దు టూరు, రాజంపేట, మదనపల్లె, పీలేరు, రాయచోటి, తంబళ్లపల్లె, పుంగ నూరు తదితర ప్రాంతాల్లో సెల వు నిబంధనలు ఉల్లంఘి స్తున్న విద్యాసంస్థలపై సంబంధి త అధికారులు తక్షణమే తనిఖీ లు నిర్వహించాలని అన్నారు. విద్యాశాఖ, ఇంటర్, యూనివ ర్సిటీ అధికారులు ఉల్లంఘనలు నిర్ధారణ అయితే వర్తించే నిబం ధనల ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎం. అంకన్న డిమాండ్ చేశారు. విద్యార్థులు, టీచర్ల విశ్రాంతి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సెలవు నిబంధ నలను ఉల్లంఘించే విద్యాసంస్థ. లను ఉపేక్షించరాదని, పోలీసు లు అందుబాటులో ఉన్న సమా చారం, ఆధారాలను పరిశీలించి, చట్టపరంగా కేసు నమోదు చేయాల్సిన పరిస్థితి ఉంటే తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా, నగర నాయకులు మహేష్, ఉపేంద్ర పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధేకే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం : మంత్రి సీతక్క





- రూ.4.46 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు
- వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధికి రూ.3.11 కోట్లు
- శివాపూర్, గోగుపల్లిలో రూ.1.35 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు,డ్రైన్ల ప్రారంభం

**(విజన్ ఆంధ్ర), ములుగు ప్రతినిధి :**
గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం తాడ్వాయి,ఏటూరునాగారం మండలాల్లో రూ.4.46 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తాడ్వాయి వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.83 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
అనంతరం సీఆర్ఆర్ ప్లెయిన్ 202526 నిధులతో ఏటూరునాగారం మండలం శివాపూర్ గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు, సీసీ డ్రైన్లను ప్రారంభించారు. శివాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోగుపల్లిలో రూ.55 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నిధులు రూ.2.28 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణంతోపాటు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.
పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం లో కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం**
**(విజన్ ఆంధ్ర)**
అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వర్షాకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకుంది అశ్వాపురం నుంచి మొండికుంట వైయ గొందిగూడెం , వైపు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్డు వెంబడి ఉన్న కచ్చా డ్రైన్లు పూర్తిగా దెబ్బతినడంతో, వర్షాకాలంలో వర్షపు నీరు సక్రమంగా వెళ్లే మార్గం లేక ఇళ్ల పరిసరాలు, రోడ్లపై నీరు నిలిచిపోతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ వద్ద నిధులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినప్పటికీ, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చొరవ తీసుకుని దాదాపు 15 కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించింది.
వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా కల్వర్టుల నిర్మాణం చేపట్టి, రహదారులపై నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోనున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ తెలిపారు.
అలాగే ప్రస్తుతం మిగిలిపోయిన ప్రాంతాల్లో అవసరమైన మరిన్ని కల్వర్టులను కూడా దశలవారీగా నిర్మించేందుకు గ్రామపంచాయతీ సిద్ధంగా ఉందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు.
ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పనిచేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు, వార్డు సభ్యులు వేములపల్లి హసిత , చింతల అనుపమ,కాంట్రాక్టర్ సంజీవ రెడ్డి,పంచాయతీ సెక్రటరీ యాకుబ్ మరియు గ్రామ పెద్ద వేములపల్లి రమేష్ పాల్గొన్నారు.

# ఆపదలో అండగా సీఎంఆర్ఎఫ్- ఆరెకపూడి గాంధీ

**(విజన్ ఆంధ్ర) శేరిలింగంపల్లి:**
అనారోగ్యం బారినపడి ఆర్థిక స్థోమత లేక ఆస్పత్రుల్లో చికిత్స పొందే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ఆపన్న హస్తంలా ఆదుకుంటోందని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు.
శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్‌పేట్ డివిజన్ జనప్రియ నగర్ కాలనీకి చెందిన శ్రీనాథ్ రెడ్డికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.3 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని బుధవారం ఆయన బాధిత కుటుంబానికి అందజేశారు.
ప్రజాక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరమని ఆయన పేర్కొన్నారు.



# SIR -సమగ్ర సవరణ నోటీసుల పంపిణీ

**- ప్రజలకు ముందస్తు నోటీసులు అందజేత.**
**విజయవంతం చేయాలని అధికారుల పిలుపు.**
**- సమగ్ర సర్వేపై స్పష్టత.పారదర్శకంగా నోటీసులు అందజేస్తున్న ఎన్యుమరేటర్లు.**

**(విజన్ ఆంధ్ర) ఆగస్టు 26 :**
సోన్ మండలంలోని పాకపట్ల గ్రామంలో ఈరోజు ఎస్సార్ నోటీసులో పంపిణీ,భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision – SIR 2026) కార్యక్రమం జరుగుతున్నది. ఇందులో భాగంగా మన గ్రామ BLO శ్రీ కమిండి గంగాధర్


ఇంటింటికీ తిరిగి SIR నోటీసులు పంపిణీ చేయడం పూర్తి చేశారు.

నోటీసు అందుకున్న వారు ఏం చేయాలి
నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయానికి నిర్ణీత విచారణ ప్రదేశానికి తప్పనిసరిగా హాజరు కావాలి. అధికారులు అడిగిన వివరాలను తెలిపి, మీ ఓటును సరిచేసుకోవాలి.
గ్రామ పంచాయతీ కార్యాలయం BLO వద్ద
తీసుకురావాల్సిన ధృవీకరణ పత్రాలు (ఒరిజినల్ + జిరాక్స్)
నోటీసు అందుకుని సకాలంలో విచారణకు హాజరు కాకపోతే, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా మీ పేరు ఓటరు జాబితా నుండి తొలగించబడుతుంది. మీకు నోటీసు రాకపోయినా, మీ పేరులో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే BLO గారిని సంప్రదించి Form-8 ద్వారా సవరణ చేసుకోగలరు. ఇది ప్రతి ఒక్కరి ఓటు హక్కుకు సంబంధించిన అంశం కాబట్టి నిర్లక్ష్యం చేయవద్దు. అందరికీ తెలియజేశారు

# పేదోడి ప్రాణానికి విలువేదీ?: సర్కారు తీరుపై వాసిలి నిలదీత

**(విజన్ ఆంధ్ర) శేరిలింగంపల్లి:**
సామాన్యుడి ప్రాణానికి విలువే లేకుండా పోయిందని, డబ్బున్న వారికి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉందని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్‌పేట్ డివిజన్ ప్రేమ్‌నగర్‌కు చెందిన బాలయ్య(60) జులై 28న కురిసిన వర్షానికి ప్రమాదవశాత్తు నాలాలో పడి గల్లంతై ఇన్ని రోజులవుతున్నా, ఆచూకీ కనుగొనడంలో సర్కారు పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. బుధవారం బాలయ్య భార్య పద్మను పరామర్శించిన వాసిలి,తన వంతుగా రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. కనీసం తన భర్త మృతదేహాన్నైనా ఇప్పించాలంటూ ఆమె రోదించిన తీరు అక్కడున్న వారిని కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే



ఒక ప్రజాప్రతినిధి లేదా బడాబాబు నాలాలో పడిపోతే అధికారులు ఇలాగే అలసత్వం వహిస్తారా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక నాయకుడు గాంధీ హామీ ఇచ్చినట్లుగా బాలయ్య పిల్లలకు వెంటనే మున్సిపల్ ఉద్యోగాలు, పద్మకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లుతో పాటు రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 ఆగస్టులో చందానగర్ పీజేఆర్ రోడ్డులో నాలాలో పడి మృతిచెందిన శ్రీకాంత్‌రెడ్డి(35) కుటుంబానికి ప్రభుత్వం ఎలాంటి సాయం చేయకపోవడంతో అప్పట్లో తానే రూ.1,50,000 ఆర్థిక సాయం అందజేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇంకెంత మందిని నాలాలకు బలి చేస్తారని అధికారులను నిలదీసిన ఆయన.. భవిష్యత్తులో ఇలాంటి ప్రాణనష్టాలు జరగకుండా నాలాల చుట్టూ వెంటనే పటిష్టమైన కంచెలు ఏర్పాటు చేయాలని, బాలయ్య ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని వాసిలి కోరారు.

# హస్తినాపురంలో ఘనంగా 'హస్తినా స్క్వేర్' భూమి పూజ, బ్రోచర్ ఆవిష్కరణ

**నాణ్యతా ప్రమాణాలతో అత్యాధునిక గృహ నిర్మాణం**
**మా ధ్యేయం: బీఎస్ఆర్ ఇన్‌ఫ్రా ఎండీ సుధాకర్ రెడ్డి**

**హస్తినాపురం, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)**
బీఎస్ఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'హస్తినా స్క్వేర్' (బీఎస్ఆర్ రెసిడెన్సీ) భూమి పూజ, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం హస్తినాపురంలో ఘనంగా జరిగింది.హస్తినాపురంలోని పాంటలూన్స్ వెనుక ఉన్న ప్రాజెక్ట్ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు.
కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు, ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాజెక్ట్ అధికారిక బ్రోచర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న హస్తినాపురం పరిసర ప్రాంతాల్లో మధ్యతరగతి, ఉన్నత వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో సకల వసతులతో కూడిన గృహాలను అందించే లక్ష్యంతో బీఎస్ఆర్ ఇన్‌ఫ్రా చేపడుతున్న ఈ ప్రాజెక్ట్‌ను అభినందించారు. నాణ్యమైన నిర్మాణాలతో సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని





ఆకాంక్షించారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గృహ కొనుగోలుదారుల కలలను సాకారం చేస్తూ వారికి మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే బీఎస్ఆర్ ఇన్‌ఫ్రా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎలాంటి రాజీ లేకుండా అత్యుత్తమ నాణ్యత, పటిష్టమైన భద్రతా ప్రమాణాలు, అత్యాధునిక నిర్మాణ శైలితో 'హస్తినా స్క్వేర్' ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.ఆధునిక జీవనశైలికి అవసరమైన అన్ని సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన రవాణా సదుపాయాలు ఉన్న హస్తినాపురంలో ఈ ప్రాజెక్ట్ ఒక ప్రముఖ ల్యాండ్‌మార్క్‌గా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి సొంతింటి కలను నిజం చేస్తూ, కస్టమర్ల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నిర్ణీత గడువులోనే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి అందజేస్తామని స్పష్టం చేశారు.ప్రారంభోత్సవ సందర్భంగా కొనుగోలుదారుల కోసం పరిమిత కాలానికి చదరపు అడుగుకు రూ.5,500 ప్రత్యేక లాంచింగ్ ఆఫర్‌ను అందిస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అతిథులకు నిర్వాహకులు మధ్యాహ్న విందు ఏర్పాటు చేశారు.

# సికెఆర్ అండ్ కేటీఆర్ శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ ఘనంగా ప్రారంభం

## ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బడంగ్‌పేట్, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)**
బడంగ్‌పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సికెఆర్ అండ్ కేటీఆర్ శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై నిర్వాహకులు శ్రీనివాస్ గుప్తాతో కలిసి కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.
బడంగ్‌పేట్ ప్రాంతంలో ఆధునిక వసతులు, విశాలమైన పార్కింగ్ సౌకర్యం, అధునాతన ఇంటీరియర్‌తో అన్ని రకాల శుభకార్యాలు, వివాహాలు, రిసెప్షన్లు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు అనువైన కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.
ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సేవలను అందుబాటు



ధరల్లో అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. వివిధ కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేలా అన్ని వసతులను కల్పించామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్, మీర్‌పేట్ టీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు రామిరెడ్డి రాంరెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, నాయకులు స్వర్ణగంటి అర్జున్, బీఎండీ జంగా రెడ్డి, పెద్దబాబు శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్టీయూటీఎస్ 80వ వసంతోత్సవం





**ఆదిలాబాద్, (విజన్ ఆంధ్ర), ఆగస్టు 26:**
స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్టీయూటీఎస్) 80వ వసంతోత్సవ వేడుకలు జిల్లా ఎస్టీయూ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయుల కృషి తెలంగాణకే కాదు యావత్ భారతదేశ భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ రోజు నేను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఈ స్థాయికి రావడంలో నా గురువుల బోధనలు, వారు చెప్పిన మాటలు, నేర్పిన విలువలే ఎంతో ప్రభావం చూపాయని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు, విద్యార్థుల భవిష్యత్తుకు శిల్పులు అని, ఎస్టీయూటీఎస్ వంటి సంఘాలు ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎస్టీయూటీఎస్ యూనియన్‌కు తన వంతు సహకారం అందిస్తానని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షునిగా సంగేపు తిరుపతిరెడ్డి

**(విజన్ ఆంధ్ర),జగిత్యాల బ్యూరో, ఆగస్టు 26:**
లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షుడిగా సంగేపు తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు. జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయ సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సుమారు 10 గ్రామాల రైతులు 578 మంది సభ్యులుగా ఉన్నారు. ఇందులో 472 ఓట్లు పోలయ్యాయి, సంఘంలో 12 డైరెక్టర్లకు గాను 10 డైరెక్టర్లు ఏకగ్రీవం కాగా బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడితో పాటు 2 డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సంగేపు తిరుపతి రెడ్డికి 366 ఓట్లు రాగా సమీప అభ్యర్థి మల్లారెడ్డికి 104 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సంగేపు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రారంభంలో కొంతమంది రైతులతో ప్రారంభించిన ఈ



సంఘం నేడు వందల మంది రైతులతో సభ్యత్వం ఏర్పాటు చేసుకొని సంఘం ఆధ్వర్యంలో అన్ని ఎరువుల విక్రయాలతో పాటు రైతులు పండించిన పంట ఉత్పత్తులైన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో రైతుల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కష్టపడి రైతులు పండించిన పంట ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర కల్పించే దిశగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కృషి చేస్తుందని సంగేపు తిరుపతిరెడ్డి వెల్లడించారు.

# ఆదాబ్ హైదరాబాద్ 15వ వార్షికోత్సవంలో సూదనపల్లి కళాకారుల సందడి



**(విజన్ ఆంధ్ర) , ఆగష్టు26,కురవి:**
సూదనపల్లి గ్రామానికి చెందిన నాగనబోయిన కృష్ణ బృందం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఆదాబ్ హైదరాబాద్' దినపత్రిక 15వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రత్యేక జానపద ప్రదర్శనతో అలరించింది. ఎరుపు రంగు కుర్తాలు, తెల్లటి ధోవతులు ధరించిన కళాకారులు సాంప్రదాయ డోలు, తప్పెట వాయిద్యాలతో ఉత్సాహభరితంగా ప్రదర్శన ఇచ్చారు. వారి జానపద కళా ప్రదర్శనకు వేడుకలకు హాజరైనవారి నుంచి విశేష స్పందన లభించింది. ఈ గ్రామీణ కళాకారులకు హైదరాబాద్‌లో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించిన 'ఆదాబ్ హైదరాబాద్' డైరెక్టర్ నీలం రాజుకు పలువురు అభినందనలు తెలిపారు. సూదనపల్లి కళాకారులు తమ సంప్రదాయ జానపద కళను నగర వేదికపై ప్రదర్శించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మిలాద్-ఉన్-నబి వేడుకల్లో మత సామరస్యం: ముస్లిం సోదరులకు అల్పాహారం, మంచినీటి పంపిణీ

**(విజన్ ఆంధ్ర)**
బొల్లారం హనుమాన్ టెంపుల్ మీదుగా సాగుతున్న ముస్లిం సోదరుల ర్యాలీకి బిజెపి బొల్లారం పట్టణ అధ్యక్షుడు కే.జే.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొల్లారం సి.ఐ. సుధీర్ హాజరయ్యారు. కే.జే.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి ఆయనను ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు వాటర్ బాటిళ్లు, జ్యూస్ పండ్లను పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కే.జే.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ:"నాకు కులాలు, మతాలతో సంబంధం లేదు. భారతదేశంలో జీవించే ప్రతి




ఒక్క పౌరుడిని నా కుటుంబ సభ్యుడిగానే భావిస్తాను. మన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పుడూ చెప్పేది ఒక్కటేమనకు ముస్లింలు లేదా క్రిస్టియన్లు శత్రువులు కాదు. ఈ దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ మన కుటుంబ సభ్యులే. దేశాన్ని ప్రేమించే వారందరికీ మన నాయకుడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని మత సామరస్యాన్ని చాటారు.

# రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు సోన్ అభ్యాస గురుకులం విద్యార్థులు ఎంపిక - ఘనంగా అభినందనలు



**(విజన్ ఆంధ్ర) ఆగస్టు 26:**
సోన్ మండలం, నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ నిర్మల్ జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీల్లో సోన్ మండల కేంద్రంలోని అభ్యాస గురుకులం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం భైంసా పట్టణంలో జరిగిన ఈ జిల్లా స్థాయి పోటీల్లో జిల్లా నలుమూలల నుండి వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన అభ్యాస గురుకులం విద్యార్థులు ముగ్గురు రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా సోన్ మండలానికి గర్వకారణంగా నిలిచింది.
బిసు హర్షిణి – 12 నుండి 14 సస్మిన్ భాగేష్ – 10 నుండి 12 విక్రమ్ వాసుదేవ్ నాయక్ – 8 నుండి 10
యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ఉల్లాసానికి, ఏకాగ్రతకు, క్రమశిక్షణకు మార్గమని నిరూపిస్తూ ఈ విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన యోగా కోచ్ చరణ్ మాట్లాడుతూ, విద్యార్థులు గత కొన్ని నెలలుగా ఎంతో కష్టపడి సాధన చేశారని, రాష్ట్ర స్థాయిలో కూడా వారు పతకాలు సాధిస్తారనే నమ్మకం ఉందని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్ , ఉపాధ్యాయ బృందం మరియు తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు. వారికి రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్‌షిప్‌లో ఈ ముగ్గురు విద్యార్థులు నిర్మల్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

# మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు వి. చంద్రారెడ్డి



**(విజన్ ఆంధ్ర)**
బొల్లారం డివిజన్ పరిధిలో మీలాధ్ ఉన్ నబి వేడుకలను ముస్లిం సోదరులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు సోదరులు కుల మతాలకు అతీతంగా నిర్వహించిన భారీ శాంతి ర్యాలీలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సర్వ మానవాళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్నబి శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులను ముస్లిం సోదరులు మత పెద్దలు ఘనంగా సన్మానించారు. పట్టణంలో ర్యాలీ ప్రశాంతంగా నిర్వహించేలా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖలీమ్ మునీర్ తాహీర్ యువజన నాయకులు అబ్దుల్ బషీర్ రియాజ్ అజామ్ ఖాసీమ్ ముక్తర్ ఇంతియాజ్ అఫు ముస్లిం సోదరులు, మత పెద్దలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# బీజేపీ బలోపేతానికి కొత్త ఇన్‌చార్జులు

**రాయికల్ పట్టణానికి బోడుగం శ్రీకాంత్‌రెడ్డి.. మండలానికి కల్లెడ ధర్మపురి నియామకం**

**(విజన్ ఆంధ్ర) రాయికల్, ఆగస్టు 26:**
బీజేపీని మండల స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు పట్టణ, మండల ఇన్‌చార్జులను నియమించారు. రాయికల్ పట్టణ ఇన్‌చార్జిగా బోడుగం శ్రీకాంత్‌రెడ్డి, మండల ఇన్‌చార్జిగా కల్లెడ ధర్మపురిలను నియమించారు. పార్టీ సిద్ధాంతం, క్రమశిక్షణ, సేవాభావాన్ని ప్రతి కార్యకర్తలో మరింత బలోపేతం చేసే దిశగా ఈ నియామకాలు జరిగాయని నాయకులు తెలిపారు. మండలం నుంచి బూత్ స్థాయి



వరకు పార్టీని పటిష్టం చేసి ప్రజల్లో మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లా నుంచి తెలంగాణలో బీజేపీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నియామకాలకు సహకరించిన జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి బోగ శ్రావణికి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను పార్టీ బలోపేతానికి వినియోగిస్తామని నూతన ఇన్‌చార్జులు పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం రేపు మహా ధర్నా

**(విజన్ ఆంధ్ర),జగిత్యాల బ్యూరో, ఆగస్టు 26:**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రాల్లో మహా ధర్నాలు నిర్వహించనున్నారు.రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆగస్టు 27న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు మహా ధర్నా నిర్వహించనున్నట్లు TGEJAC జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు తెలిపారు.ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ప్రధానంగా CPS ను రద్దు చేసి OPS ను పునరుద్ధరించడం, PRC ను వెంటనే అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న ఆరు DA లను విడుదల చేయడం,




ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను నెలకు రూ.2 వేల కోట్ల చొప్పున చెల్లించడం, హెల్త్ కార్డుల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని TGEJAC నాయకులు కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

## మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు,ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వములో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలుతీసుకుంటున్నారని బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు బుధవారంబద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు గాండ్ల వీధిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలోస్థానిక నాయకు మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, గోగుల ప్రసాద్ కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆరవ శ్రీనివాసులు రెడ్డి, పార్థసారథి, కొంకుల రాంబాబు బ్రదర్స్ ,అశోక్ రాజు, గుర్రంపాటి కృష్ణారెడ్డి, నరసింహనాయుడు, బిగ్ బాస్ , మాచుపల్లి కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, బాది రెడ్డి వీరారెడ్డి, సత్యమూర్తి రాజు, శ్రీనివాసరాజు,స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట అభివృద్ధి సంక్షేమ పథకాలు.
# ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో టిడిపి నేతలు.

**శిరివెళ్ల (విజన్ ఆంధ్ర)**

ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీ పాలనలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు ప్రతి ఇంట అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని సిరివెళ్ల తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు మండల కేంద్రంలోని 104వ బూత్ పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, బూతు ఇన్చార్జీలు కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.
మండల కేంద్రంలో క్లస్టర్ ఇన్చార్జీలు బూతు కన్వీనర్ల సమక్షంలో బుధవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.
ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా శిరివెళ్ల మండలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి సిరివెళ్లలో కురిసిన చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ పథకాలపై ప్రచార హోరు సాగించారు.
రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంటే ఆళ్లగడ్డను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే గేయంగా భూమా



అఖిలప్రియ గారు కృషి చేస్తున్నారని టిడిపి శ్రేణులు తెలియజేశారు.
తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, మహిళా సాధికారత తల్లికి వందనం వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ యమా గురప్ప, నీటి సంఘం చైర్మన్ సూర రామ, యూనిస్ ,bmd రఫీ, బూత్ కరీం ,లాయర్ ఉస్మాన్ సార్, మొహమ్మద్ హుస్సేన్ ,p. అనీష్ ఖాన్ ,B. అల్లా బగష్,p.sadak, B.m.d రఫీ ,B. రెహమాన్ m.rasool యూనిట్ ఇంచార్జ్ 104 బూత్ ఇంచార్జ్ వసీం అక్రమ్,సుర శ్రీనివాసులు, న్యాయవాది పీఎండీ ఉస్మాన్ సార్, న్యాయవాది పీఎండి ఇర్ఫాన్ హుస్సేన్, ఇతర ప్రముఖులు,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైభవంగా చింతలాయ పల్లిలో జయ కంబగిరి స్వామి
# కళ్యాణ మహోత్సవం




యాడికి, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర) స్థానిక మండల పరిధిలోని చింతలాయపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి కంబగిరి స్వామి,శ్రీ సాక్షి చౌడేశ్వరీ దేవి ఆశీర్వాదంతో, వారి ఉపాసకుడైన శ్రీ వంకం గోవర్ధన్ స్వామి చేతుల మీదుగా శ్రీ ఆదిలక్ష్మి సద్దలక్ష్మి సమేత శ్రీ జయ కంబగిరి స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఈ నెల 28 న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం విశ్వక్షేణ పూజ, పుణ్యాహవాచనం, రక్షాధారణ, మూలవిరాట్లకు పంచామృతాభిషేకం, నవగ్రహ హోమం, నరసింహ హోమం, ప్రత్యంగిర హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అనంతరం ఉదయం 10.20 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటలలోపు అభిజిత్ లగ్నంలో శ్రీ జయ కంబగిరి స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా,జరుగుతుందని,అనంతరం భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు..సాయంత్రం 4 గంటల నుంచి శ్రీ జయ కంబగిరి స్వామి, శ్రీ సాక్షీ చౌడేశ్వరీదేవి గ్రామోత్సవం నిర్వహించనున్నారు.గ్రామ ప్రజలు, భక్తుల సహాయ సహకారాలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి ధన, ధాన్య, కనక, వస్తు రూపంలో సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# వెలిగొండ జలాల విడుదల గిద్దలూరు నియోజకవర్గంలో రైతుల పండగ వాతావరణం






**(విజన్ ఆంధ్ర), బెస్తవారిపేట, ఆగష్టు 26**

స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. ఈ రోజు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బేస్తవారిపేట Y జంక్షన్ నుండి కంబం పట్టణంలోని కందులాపురం సెంటర్, కాలేజ్ రోడ్డు మీదుగా గచ్చు కాలువ వరకు పెద్ద ఎత్తున భారీ ట్రాక్టర్ ర్యాలీని స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ నీ ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం మరియు మార్కాపురం జిల్లా ప్రజల, రైతాంగపు దశాబ్దాల నాటి కల నెరవేరుతున్న చారిత్రాత్మక ఘట్టం ఆసన్నమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశారు.
నాడు ఇదే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నారా చంద్రబాబు నాయుడు గారే, మళ్లీ ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఈనెల 31 వ తేదీన వెలిగొండ జలాలను జాతికి అంకితం చేస్తూ విడుదల చేయనుండటం ఎంతో శుభపరిణామం. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వెలిగొండ నిర్వాసితుల కష్టాలను గుర్తించి, వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది.
ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరువు ప్రాంతాలైన మన ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతా భావంతో గిద్దలూరు నియోజకవర్గంలో విశేష వేడుకలు నిర్వహించనున్నం.
ఈ ర్యాలీ కార్యక్రమంలో కూటమి భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ (BJP) నాయకులు, కార్యకర్తలు, నాయకత్వాలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీ లో పాల్గొన్నారు

# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి
## జన్మదినం సందర్భంగా బట్టలు పంపిణీ





కలసపాడు, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)

కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా కలశపాడు మండల వైయస్సార్సీపి యువ నాయకుడు దేశాయ్ శరణ్ రెడ్డి ఆధ్వర్యంలో శంఖవరం గ్రామంలో బుధవారం వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు అనంతరం గ్రామంలోని 50 కుటుంబాల పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు (సరుకులు) మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా యువ నాయకుడు దేశాయ్ శరణ్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మంచితనానికి మారుపేరు అని అవినాష్ రెడ్డి జిల్లా అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడ్డారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశాయ్ రాధాదేవి, దేశాయ్ చేన్న కృష్ణారెడ్డి, దేవేంద్ర నాథ్ రెడ్డి, బాల అంకిరెడ్డి, సిగ్నల్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, గొంగల్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అవినీతి చేయడంలో ఆరితేరిన ఈఓ
## శంకర బాలాజీ అగస్త్యేశ్వరాలయంలో రూ.62 లక్షల గోల్‌మాల్?
## - గతంలో పనిచేసిన ఆలయాలపైనా ఆరా తీస్తున్న అధికారులు



ప్రొద్దుటూరు, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)కడప జిల్లా లోనీ ప్రొద్దుటూరు గతంలో అగస్త్యేశ్వరాలయంలో ఈఓగా శంకర బాలాజీ పనిచేసిన సమయంలో సుమారు రూ.62 లక్షల మేర ఆర్థిక అవకతవకలు జరిగినట్లు దేవదాయశాఖ అధికారులు గుర్తించినట్లు సమాచారం. దీనిపై నిర్వహించిన పరిశీలనకు సంబంధించిన నివేదికను ఈ నెల 17న ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది. అగస్త్యేశ్వరాలయంలోనే భారీ మొత్తంలో అవకతవకలు వెలుగుచూడటంతో.. గతంలో శంకర బాలాజీ ఈఓగా పనిచేసిన ఇతర ఆలయాలపైనా ఇప్పుడు చర్చ మొదలైంది. ఆయన ప్రొద్దుటూరు గీతాశ్రమం, బ్రహ్మంగారి మఠం, అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయాలతో పాటు మరికొన్ని ఆలయాలకు ఈఓగా పనిచేశారు. అనంతరం జిల్లా సహాయ కమిషనర్‌గా కూడా కడపలో బాధ్యతలు నిర్వహించారు.
ఇతర ఆలయాల్లోనూ..
-------------------
---- అగస్త్యేశ్వరాలయంలో రూ.62 లక్షల మేర అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించిన నేపథ్యంలో.. ఆయన గతంలో పనిచేసిన ఆలయాల్లోనూ నిధుల దుర్వినియోగం, ఖాతాలు, రికార్డులపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. గతంలో అతను పనిచేసిన చోట అక్కడ కూడా ఏమైనా అవకతవకలు జరిగాయా? అనే అంశంపై దేవదాయశాఖ అధికారులు దృష్టి సారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.
ప్రభుత్వానికి నివేదిక
అగస్త్యేశ్వరాలయంలో గుర్తించిన ఆర్థిక అవకతవకలపై ఈ నెల 17న ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే ఈ వ్యవహారంపై దేవదాయశాఖ నుంచి అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.
అవినీతి చేయడంలో ఆరితేరిన ఈఓ శంకర బాలాజీ అగస్త్యేశ్వరాలయంలో రూ.62 లక్షల గోల్‌మాల్? గతంలో పనిచేసిన ఆలయాలపైనా ఆరా తీస్తున్న అధికారులు

ప్రొద్దుటూరు, ఆగస్టు 26 (విజన్ ఆంధ్ర)కడప జిల్లా లోనీ ప్రొద్దుటూరు గతంలో అగస్త్యేశ్వరాలయంలో ఈఓగా శంకర బాలాజీ పనిచేసిన సమయంలో సుమారు రూ.62 లక్షల మేర ఆర్థిక అవకతవకలు జరిగినట్లు దేవదాయశాఖ అధికారులు గుర్తించినట్లు సమాచారం. దీనిపై నిర్వహించిన పరిశీలనకు సంబంధించిన నివేదికను ఈ నెల 17న ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది. అగస్త్యేశ్వరాలయంలోనే భారీ మొత్తంలో అవకతవకలు వెలుగుచూడటంతో.. గతంలో శంకర బాలాజీ ఈఓగా పనిచేసిన ఇతర ఆలయాలపైనా ఇప్పుడు చర్చ మొదలైంది. ఆయన ప్రొద్దుటూరు గీతాశ్రమం, బ్రహ్మంగారి మఠం, అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయాలతో పాటు మరికొన్ని ఆలయాలకు ఈఓగా పనిచేశారు. అనంతరం జిల్లా సహాయ కమిషనర్‌గా కూడా కడపలో బాధ్యతలు నిర్వహించారు.
ఇతర ఆలయాల్లోనూ..
-------------------
---- అగస్త్యేశ్వరాలయంలో రూ.62 లక్షల మేర అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించిన నేపథ్యంలో.. ఆయన గతంలో పనిచేసిన ఆలయాల్లోనూ నిధుల దుర్వినియోగం, ఖాతాలు, రికార్డులపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. గతంలో అతను పనిచేసిన చోట అక్కడ కూడా ఏమైనా అవకతవకలు జరిగాయా? అనే అంశంపై దేవదాయశాఖ అధికారులు దృష్టి సారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.
ప్రభుత్వానికి నివేదిక
అగస్త్యేశ్వరాలయంలో గుర్తించిన ఆర్థిక అవకతవకలపై ఈ నెల 17న ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే ఈ వ్యవహారంపై దేవదాయశాఖ నుంచి అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## ఎలైట్ విస్టా ఇన్ఫ్రా వెంచర్స్ ప్రీమియం ప్లాట్ల లేఅవుట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ మోహన్



**చిత్తూరు, ఆగస్టు 26 ( విజన్ ఆంధ్ర ) :**
చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం, తలపులపల్లి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ విస్టా ఇన్ఫ్రా వెంచర్స్ ప్రీమియం ప్లాట్ల లేఅవుట్‌ను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.అత్యాధునిక వసతులతో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్ట్ నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు!ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొనారు.

## రైతులను బెదిరించి భూములు తీసు కోవాలని చూస్తే ప్రతి ఘటించక తప్పదు!

**అనకాపల్లి, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
కె కోటపాడు,గోండుపాలెం ఎం ఈ ఎం ఎస్ పార్క్ కు రైతులను బెదిరించి బలవంతంగా భూములను తీసుకోవాలని చూస్తే ప్రతి ఘటించక తప్పదని 2013 భూసేకరణ చట్టానికి లోబడి లెగోసిషన్ జరిపి గ్రామ సభ ద్వారా రైతులను ఒప్పించి భూములు తీసుకోవాలని రైతులను భయ బ్రాంతులకు గురి చేస్తె తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని అనకాపల్లి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేసారు గోండుపాలెం గ్రామం లోని మే 25 న ఎం ఈ ఎం ఎస్ పార్క్ నిర్మాణం కొరకు హడవుడిగా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే సమ క్షం లో శంకు స్థాపన చేసి తంతు ముగించారని తెలిపారు ఉపాధి కూలీలు అధికార పార్టీకి చెందిన మరి కొంత మంది నాయకులు బల వంతంగా శంకుస్థాపన చేసి వెళ్ళిరాని తెలిపారు లెగోసిను జరిపినట్టు అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) వద్ద రైతులు ఒప్పు కున్నట్టు పట్టా ఉన్న భూమికి 20 లక్షలు పట్టా లేని భూములకు 10 లక్షలు పరిహారం ఇస్తామని ప్రభుత్వం చెప్పి నట్లు దీనికి రైతులు ఒప్పు కున్నట్లు సృష్టించి ప్రస్తుతం అసలైన లబ్ధి దారు లైన రైతులకు నోటీసులు మీద నోటీసులు ఇచ్చి బలవంతంగా భూములు తీసు కోవాలని ప్రభుత్వం చూస్తు భూముల్లో యంత్రాలుతో చొరబడి భూములు సదను చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు,తహశీల్దార్ పదే పదే రైతులను బెదిస్తు భూములకు సంబం ధించిన రికార్డులు ఆధార్ కార్డులు బ్యాంక్ అకౌంట్లో ఏడు రోజు ల్లోగా తాసి ల్దార్ కార్యాల యానికి సమర్పించక పోతే గతంలో లబ్దిదారులకు ఇచ్చిన డి భూపట్టాలు రద్దు చేసి భూములు తీసుకుంటామని బెదిరి స్తున్నారని తెలిపారు ఎమ్మెస్ ఎం ఇ పార్కుకు భూములు ఇవ్వలేమని మేము అందరం పేద రైతులమని పంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా కలెక్టర్ వరకు అదికారులు అందరికీ రైతులు వినతి పత్రాలు ఇచ్చారని తెలిపారు అయినప్పటికి రైతులకు తహశీల్దార్ నోటీసు ఇవ్వడం విడ్డూరంగా ఉందని తెలిపారు ఇటువంటి చర్యలు వలన ప్రభుత్వానికి ప్రజలకు మరింత దూరం పెరుగు తుందని గుర్తించాలని తెలిపారు 2013 భూ సేకరణ చట్టానికి లో బడి రైతులను ఒప్పించి లెగో సీసన్ చేసుకుని గ్రామ సభ నిర్వ హించి తద్వారా రైతులను ఒప్పించి భూములు తీసు కోవాలని



తప్ప బల వంతంగా భూములు తీసు కోవాలని చూస్తే దీనికి నోటీసులు ఇచ్చిన అదికారులు ప్రభుత్వ తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని వెంకన్న ప్రకటనలో స్పష్టం చేశారు తక్షణమే తహశీల్దార్ ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసామని డి వెంకన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్పీకి ఫిర్యాదు చేస్తే మేము పట్టించుకోం

- మా స్టేషనులో మాత్రమే పిర్యాదు చేయాలి
- కల్లూరు సీఐ జయరామయ్య వింత పోకడ
- బాధితుడికి రక్షణ కల్పించాల్సింది పోయి అవమానం




**ఐరాల, ఆగస్టు 26 ( విజన్ ఆంధ్ర ) :**
శాంతిభద్రతలను పరిరక్షించి, బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసు వ్యవస్థలో కొందరు అధికారుల తీరు ప్రజల్లో నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తోంది. అధికార పార్టీ నాయకుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాల్సింది పోయి, రక్షణ కోసం ఎస్పీని ఆశ్రయించిన ఒక సీనియర్ విలేకరి పట్ల కల్లూరు సీఐ జయరామయ్య ప్రవర్తించిన తీరు తీవ్ర కలకలం రేపుతోంది. "ఎస్పీకి ఫిర్యాదు చేస్తే మేము పట్టించుకోం, మా స్టేషనులో మాత్రమే ఫిర్యాదు చేయాలి" అంటూ ఆయన చెప్పిన వింత సమాధానం చూసి సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది.

ఘటన నేపథ్యమిదీ...

ఐరాల మండల పరిధిలోని విశాలాంధ్ర పత్రిక పూతలపట్టు నియోజకవర్గ ఇన్ఛార్జిగా 12 ఏళ్లుగా సేవలు అందిస్తున్న సీనియర్ విలేకరి ఎన్. రవి (49)పై స్థానిక అధికార పార్టీ నాయకులు పదేపదే వేధింపులకు పాల్పడుతున్నారు. ఆదివారం రాత్రి పొలకల సంత గేటు వద్ద రవి మందులు తీసుకుంటుండగా, ఐరాల సింగిల్ విండో డైరెక్టర్ ఎన్. సుబ్రహ్మణ్యం బహిరంగంగా నడిరోడ్డుపై ఆయనను అడ్డుకుని తీవ్రస్థాయిలో దుర్భాషలాడారు. "నీ ఉద్యోగం తీయించింది మేమే, నీ భార్య ఉద్యోగం కూడా తీసేస్తాం, లేకపోతే మీసాలు గొరుగుతాను" అని హెచ్చరించడమే కాకుండా, రవి తల్లిని, భార్యను అసభ్యకర పదజాలంతో దూషించారు. చేతికి చెప్పు తీసుకుని కొడతానంటూ స్థానికుల ముందే తీవ్రంగా అవమానించారు. ఈ అరాచకానికి ఐరాల మండలం టీడీపీ మాజీ అధ్యక్షుడు గిరిధర్ నాయుడు ప్రోద్బలం ఉందని, ఆయన అండ చూసుకునే సుబ్రహ్మణ్యం "నిన్ను లేపేస్తాను" అంటూ పదేపదే బెదిరింపులకు దిగుతున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఏ, బీఈడీ, టెట్ క్వాలిఫై అయి, 90 ఏళ్ల తల్లిని, 95 ఏళ్ల తండ్రిని ఆప్యాయంగా చూసుకుంటున్న ఒక విద్యావంతుడైన విలేకరిపై ఈ రకమైన వేధింపులు కొనసాగడం పట్ల స్థానికంగా నిరసన వ్యక్తమవుతోంది.

ఎస్పీ ఆదేశాలనూ లెక్కచేయని సీఐ తీరు

ఆధారాలతో సహా (సీసీటీవీ ఫుటేజ్) ప్రాణహాని ఉందని భావించిన రవి, సోమవారం చిత్తూరులో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఏఎస్పీలను కలసి వినతిపత్రం సమర్పించారు. బాధితుడి ఆవేదన విన్న ఎస్పీ, తక్షణమే ఈ కేసును విచారించాలని కల్లూరు సీఐ జయ రామయ్యను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన రవికి సీఐ నుంచి ఊహించని పరాభవం ఎదురైంది. తన సమస్యను విన్నవించుకున్న బాధితుడికి న్యాయం చేయాల్సింది పోయి, సీఐ జయరామయ్య తీవ్ర నిర్లక్ష్యంతో మాట్లాడారు. "నువ్వు ఎంఏ బీఈడీ చదివితే సరిపోదు, మా స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తేనే కేసు బుక్ చేస్తాం. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీకి ఫిర్యాదు చేస్తే మేమేం చేయలేం" అంటూ తీవ్రంగా కించపరిచారు.

న్యాయం కోసం విజ్ఞప్తి

బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారే ఈ రకంగా వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని బాధిత విలేకరి రవి వాపోయారు. ఎస్పీ కార్యాలయానికి వెళ్తే న్యాయం జరగదని, జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయకూడదని ప్రభుత్వం జీవో ఇస్తే బాగుంటుందంటూ ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా ఎస్పీ తుషార్ డూడి వెంటనే స్పందించాలి

ఎస్పీ తుషార్ డూడి వెంటనే స్పందించి బాధితుడైన విశాలాంధ్ర విలేకరి రవికి, ఆయన కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలి. బహిరంగంగా దాడులకు, బెదిరింపులకు పాల్పడిన సుబ్రహ్మణ్యం, ఆయనకు వెన్నుదన్నుగా నిలిచిన గిరిధర్ నాయుడిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి. ఎస్పీ ఆదేశాలను సైతం పక్కనపెట్టి, బాధితుడి పట్ల నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన కల్లూరు సీఐ జయరాంపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

## బద్వేల్ 33వ వార్డులో డోర్ టు డోర్ కార్యక్రమం

### : టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
బద్వేల్ నియోజకవర్గం, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు గాండ్ల వీధిలో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్థానిక కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.
అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి



కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేలు



నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు,స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ మత్తు వీడాలి...!

- అధిక రేట్లకు మద్యం విక్రయాలపై దృష్టి సారించాలి
- బెల్ట్ షాపులను నియంత్రించాలి
- నాటుసారా గంజాయి రవాణాను అరికట్టాలి
- ఎక్సైజ్ పనితీరు సక్రమంగా లేదన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పార్వతీపురం, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
పార్వతీపురం మన్యం జిల్లాలో ఎక్సైజ్ శాఖ మత్తు వీడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, ఏవో గంట మోహన్ రావు, మహిళ అధ్యక్షురాలు గొట్టాపు రేణుక తదితరులు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ఎమ్మార్పీ ధర కంటే అధికంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని సోషల్ మీడియా, మీడియాలో కథనాలు వెలువడుతున్నా ఎక్సైజ్ శాఖ స్పందించకపోవడం బాధాకరమన్నారు. గత కొంతకాలంగా పార్వతీపురం మన్యం జిల్లాలో ఎక్సైజ్ శాఖ దాడులు కూడా అంతగా కానరావడం లేదన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో నాటుసారా, గంజాయి రవాణా వచ్చిన విడిగా జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నప్పటికీ చర్యలు శూన్యం అన్నారు. పోలీస్ దాడుల్లో గంజాయి, నాటుసారా పట్టుబడుతండడం చూస్తుంటే జిల్లాలో వీటి రవాణా సర్వసాధారణంగా మారిందనే అనుమానం కలుగుతుందన్నారు. అలాగే జిల్లాలో పట్టణ కేంద్రాలతో పాటు ప్రతి పల్లెలో దాదాపు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వలసినప్పటికీ వాటిని నియంత్రించే దాఖలాలు కానరావడం లేదన్నారు. గతంలో పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు తమ పార్టీ తరఫున వినతులు కూడా సమర్పించడం జరిగిందన్నారు. అయినప్పటికీ స్పందన కాన రాలేదన్నారు. జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనితీరు అంతంతమాత్రంగానే ఉందని ఆరోపించారు. గత కొన్ని రోజులుగా మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ఎంఆర్పి కంటే మద్యాన్ని అధిక ధరలకు అమ్మకాలు చేసి మద్యం ప్రియులను దోపిడీ చేస్తున్నారన్న వార్తలు హల్చల్ చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ మత్తు వీడి అధిక



ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే బెల్ట్ షాపులను నియంత్రించాలన్నారు. నాటుసారా, గంజాయి రవాణా పై దృష్టి సారించాలన్నారు. పిచ్చలవిడిగా మద్యం అమ్మకాలు, గంజాయి, నాటుసారా రవాణా తదితరు వాటి వల్ల యువత చెడు మార్గం పట్టే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే కొంతమంది మత్తుకు బానిసలయ్యారన్నారు. వాటిని అరికట్టని పక్షంలో సమాజంలో అసాంఘిక కార్యక్రమాలు, హింస, దొంగతనాలు పెచ్చుమీరే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో ఓ.డీ. చెరువు విద్యార్థుల సత్తా

### - రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో షేక్ సనా సుల్తానాకు రజత పతకం

**ఓ.డీ. చెరువు, ఆగస్టు 26 ( (విజన్ ఆంధ్ర) విలేకరి):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్2026 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లా ఓ.డీ. చెరువు మండలానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 24 నుంచి 27 వరకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 12 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనడంతో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది.
రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక అతిథిగా పాల్గొని క్రీడల ప్రాధాన్యతను వివరించారు. SAAP చైర్మన్ అనిమిని రవి నాయుడు, SAAP ఎండీ భరణి ఐఎఫ్ఎస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.బాక్సింగ్‌లో సనా సుల్తానాకు రజతం శ్రీ సత్యసాయి జిల్లా నుంచి బాక్సింగ్ విభాగంలో వివిధ మండలాలకు చెందిన 23 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ఓ.డీ. చెరువు మండలం శ్రీ జ్ఞానసాయి విద్యానికేతన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్ సనా సుల్తానా అండర్17 విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది.
ఫైనల్ పోటీలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన క్రీడాకారిణిపై విజయం సాధించి సనా సుల్తానా రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమెకు రూ.17 వేల నగదు బహుమతితో పాటు రజత పతకం లభించింది. ఈనెల 29న నిర్వహించనున్న ప్రభుత్వ కార్యక్రమంలో వివిధ విభాగాల విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. మరో ముగ్గురికి ప్రతిభ
శ్రీ జ్ఞానసాయి విద్యానికేతన్ నుంచి ఆరుగురు విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొన్నారు. వారిలో శరణ్, రుక్సానా తృతీయ స్థానం సాధించగా, బ్రహ్మణి, మన్విత, హర్షవర్ధన్ నాలుగో స్థానం సాధించి పాఠశాలకు, మండలానికి




మంచి పేరు తీసుకొచ్చారు. విద్యార్థుల విజయంపై పాఠశాల కరస్పాండెంట్ క్రిష్ణమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు అభినందనలు తెలిపారు.

## వసంత్ కుమార్ కుటుంబ సభ్యులతో ఫోన్లో పరామర్శించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



**చిత్తూరు, ఆగస్టు 26 ( విజన్ ఆంధ్ర ) :**
చిత్తూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ చెరుకూరి వసంత్ కుమార్ భార్య శిల్ప, పిల్లలు మోక్ష శ్రీ, దమరకేశ్వర్ లతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్లో వీడియో కాల్ ద్వారా పరామర్శించి మాట్లాడారు. బుధవారం మధ్యాహ్నం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఫోన్ చేయించి వసంత్ కుమార్ భార్య పిల్లలతో మాట్లాడించారు. సీఎం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే కార్యకర్త వసంత్ కుమార్ మృతి తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, తెలుగుదేశం పార్టీ, నేను మీకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి ధైర్యం చెప్పారు. అన్నివేళలా అండగా నిలుస్తామన్నారు. ధైర్యంగా ముందుకు సాగాలని, పిల్లలను బాగా చూసుకోవాలన్నారు. ఏ అవసరం ఉన్నా వారికి అండగా ఉండాలని ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ కు చెప్పారు. వీలు చూసుకుని పిల్లలను తన వద్దకు తీసుకురావాలని ఎమ్మెల్యేకి సూచించారు.

## మదర్ థెరిసా జయంతి సందర్భంగా చిలకలూరిపేటలో విగ్రహావిష్కరణ



**చిలకలూరిపేట, ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రత్యేక ప్రతినిధి)**
గుంటూరు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని రైతుబజార్ సెంటర్‌లో శ్రీ సాయి వెంకటేశ్వర కాంపౌండర్స్ మరియు నర్సుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా విగ్రహాన్ని చిలకలూరిపేట మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం కలిసి ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమం కొండ్రముట్ల నాగేశ్వరావు, గుంటుపల్లి నరసింహారావు, అనపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.విశిష్ట అతిథులుగా తోట రాజా రమేష్, దేగల ప్రభాకర్,మండలనేని చరణ్ తేజ, షేక్ కరీముల్లా,షేక్ రఫాని, మద్దుల వెంకట కోటయ్య యాదవ్,బాదుగున్నల శ్రీను,బి శ్రీనునాయక్, చెన్నకేశవుల రాంబాబు తదితరులు పాల్గొని మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
పేదలు, అనాథలు, నిరుపేదలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సేవ చేయడమే జీవిత ధ్యేయంగా మదర్ థెరిసా సాగించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి ఆమె చూపిన సేవా మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం అన్నదానం బారి ఎత్తున నిర్వహించడం జరిగింది.

## మానవతా మూర్తి సేవకు ప్రతిరూపం మదర్ తెరిసా

**అమరావతి,ఆగస్టు 26( (విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**
మానవతా మూర్తి సేవకు ప్రతిరూపం మదర్ తెరిసా అని ఆమె అడుగుజాడల్లో అందరూ నడవాలని జన చైతన్య సమితి మహిళా కోఆర్డినేటర్ షేక్ జుబేదా ఖాతూన్ అన్నారు. అమరావతిలోని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో బుధవారం మదర్ తెరిసా 116వ జయంతిని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరుణ నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచిన మదర్ తెరిసాను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మానవత్వమే నిజమైన మతం అని తన జీవితంలో చూపించిన మదర్ తెరిసా సేవలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ముందుగా మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కూరపాటి రాజ్యలక్ష్మి ,పఠాన్ పర్వీన్, షేక్ కరీనా,పఠాన్ కరిష్మా, జనామాల కుమారి,షేక్ నగీన తదితరులు పాల్గొన్నారు.



The imprint line should be printed legibly as Printed by Published by JAKKULA NARENDER on behalf of JAKKULA NARENDER, printed at and published at 76-6-01 BHATSING ROAD CHATIYNA APTS NEAR SWATHI CENTER BHAVANIPURAM VIJAYAWADA editor JAKKULA NARENDER.